# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు : 8

సంపుటి : 2 సంచిక : 213 | మే 30, 2024 | వెల : రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణత వెనుక...

# కుట్ర

### :ప్రధాని మోడీ



ఒడిశాలో ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేసేటట్లయితే ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్య స్థితి 'అకస్మాత్తుగా' క్షీణించడం వెనుక కారణం నిర్ధారణకై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం వాగ్దానం చేశారు. నవీన్ ఆరోగ్యం క్షీణత వెనుక 'కుట్ర' ఉండవచ్చునని ఆయన సూచించారు. బారిపడలో ఒక ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'పట్నాయక్ ఆరోగ్యం హఠాత్తుగా క్షీణించడం వెనుక ఏదైనా కుట్ర ఉన్నదా? పట్నాయక్ తరఫున ప్రభుత్వాన్ని ప్రస్తుతం నడుపుతున్న లాబీ ఆయన ఆరోగ్యం అకస్మాత్ క్షీణతకు బాధ్యురాలా?' అని అడిగారు. 'ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఒడిశాలో ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేసేటట్లు అయితే పట్నాయక్ ఆరోగ్యం క్షీణత వెనుక కారణం నిర్ధారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తుంది' అని మోడీ తెలిపారు. తమిళనాడుకు చెందిన, పట్నాయక్‌కు సన్నిహితునిగా భావిస్తున్న బిజెడి నేత వికె పాండియన్‌ను దృష్టిలో పెట్టుకుంటూ, 'మొత్తం ఒడిశా ఒక ఒడియా ముఖ్యమంత్రిని కోరుకుంటున్నది' అని మోడీ చెప్పారు. 'ఒడిశాలో బిజెడి 25 ఏళ్ల పాలనకు స్వస్తి పలకాలని రాష్ట్ర ప్రజలు నిశ్చయించారు' అని ఆయన తెలిపారు. తన హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ గడచిన 10 సంవత్సరాల్లో 11వ స్థానం నుంచి ఐదవ స్థానానికి పెరిగిందని మోడీ స్పష్టం చేశారు. ఒడిశా సిఎం చేతి కదలికలను కూడా పాండియన్ నియంత్రిస్తున్నారని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆరోపించిన మరునాడు పట్నాయక్ ఆరోగ్య స్థితిపై ప్రధాని ఆ వ్యాఖ్య చేశారు. ఒక సమావేశంలో ఉపన్యాసం ఇస్తుండగా పట్నాయక్ చేయి వణుకుతుండగా దానిని ఒక బల్లపై పాండియన్ ఉంచడాన్ని చూపుతున్న ఒక వీడియోను హిమంత శర్మ 'ఎక్స్' పోస్ట్‌లో పంచుకుంటూ, 'ఇది చాలా బాధపెట్టే వీడియో. నవీన్ బాబు చేతి కదలికలను సైతం వికె పాండియన్ నియంత్రిస్తున్నారు' అని పేర్కొన్నారు. తమిళనాడులో పుట్టిన పాండియన్ ఢిల్లీలో చదువుకుని పంజాబ్ కేడర్ ఐఎఎస్‌అధికారిగా తన కెరీర్‌ను ఆరంభించారు. ఆయన ఒడియా మహిళను వివాహం చేసుకున్న తరువాత ఒడిశా కేడర్‌కు మారారు. బిజెపి ఆయనను ఒడిశా రాజకీయాల్లో 'అన్య ప్రాంతీయుని'గా పేర్కొంటున్నది. కాగా, శర్మ వ్యాఖ్యపై పట్నాయక్ ఒక వీడియో సందేశంలో స్పందిస్తూ, 'సమస్యలు కానివాటిని సమస్యలుగా బిజెపి చేస్తుంటుందని నా విశ్వాసం, వారు నా చేతులపై చర్చిస్తున్నారు. అది కచ్చితంగా పని చేయదు' అని అన్నారు.

## తెలంగాణ చిహ్నం, గీతంపై...

# సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్: రాష్ట్ర చిహ్నం తుది రూపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష చేశారు. బుధవారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమీక్షలో కళాకారుడు రుద్ర రాజేశం, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, వేం నరేందర్ రెడ్డి, కొందరు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తెలంగాణ పోరాటం, అమరుల త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నాన్ని రూపొందితస్తున్నారు. ఇక, రాష్ట్ర గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణిలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకున్నట్లు కీరవాణి తెలిపారు. ఆవిర్భావ వేడుకల్లోనే తెలంగాణ గీతం, లోగోను ఆవిష్కరించనున్నారు.

# రామభక్తులు... విపక్ష రావణుల నడుమే ఈ ఎన్నికల పోరు

న్యూఢిల్లీ: ఈ లోక్‌సభ ఎన్నికలు అయోధ్య రామభక్తులకు, వారిపై తూటాలకు దింపిన వారికి మధ్య పోటీగా మారాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారదశల్లో అత్యంత జాగ్రత్తగా మాట్లాడాలని ఎన్నికల సంఘం హెచ్చరికలు వెలువరించిన తరువాత హోం మంత్రి ఉత్తరప్రదేశ్‌లో బుధవారం నాటి ఎన్నికల సభలలో ఘాటుగా మాట్లాడారు. ఇవి మామూలు ఎన్నికలు కావని, అయోధ్యలో రామాలయనిర్మాణానికి పాటుపడ్డ వారు ఒక వైపు, వారిపై కాల్పులకు ప్రేరేపించిన వారొక్కరు బరిలో నిలిచారని చెప్పారు.



డియోరియాలో బిజెపి అభ్యర్థి శశాంత్ మణి త్రిపాఠీ విజయానికి అమిత్ షా బిజెపి తరఫున ప్రచారం సాగించారు. విపక్షాలు అయోధ్యలో రామాలయ నిర్మాణానికి 70 ఏండ్ల పాటు అడ్డుగా మారారని తెలిపారు. ప్రధాని మోడీ ప్రమేయంతోనే అయోధ్యలో రామాలయం ఉనికిలోకి వచ్చిందన్నారు. 1990లో ములాయం సింగ్ యాదవ్ సిఎంగా ఉన్నప్పుడు కరసేవకులపై కాల్పుల విషయాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించిన అమిత్ షా సమాజ్‌వాది పార్టీ ప్రమాదకరమైనదని తెలిపారు.

కాంగ్రెస్‌కు , సమాజ్‌వాది పార్టీ నేతలకు వారిపై వారికే నమ్మకం లేదని, ఎన్నికలలో ఓటమి పాలయినప్పుడల్లా వారు ఇవిఎంలపై నిందలు మోపడం జరుగుతుందని విమర్శించారు. ఇప్పుడు జూన్ 4వ తేదీన కూడా ఇదే జరుగుందన్నారు. ఆ రోజు ఇద్దరు యువరాజులు (రాహుల్, అఖిలేష్ యాదవ్) కూడబలుక్కుని విలేకరుల సమావేశం పెడుతారు. తమ ఓటమికి కారణం ఎవిఎంలే అని మరోసారి నిందిస్తారని, ఆ రోజు జరిగేది ఇదే అని అంతకు ముందు మహారాజ్‌గంజ్‌లో పార్టీ అభ్యర్థి పంకజ్ చౌదరి విజయానికి జరిగిన సభలో చమత్కరించారు. ప్రతిపక్షాలకు ప్రధాని అభ్యర్థి లేరని, వారికి ఐదేళ్లలో ఐదుగురు ప్రధాను ఉంటారని వ్యాఖ్యానించారు. ఇదేమన్నా కిరాణాకొట్టా? 130 కోట్ల మందితో కూడిన దేశం, బహుళ ప్రధానుల పద్ధతి చెల్లనేరుతుందా? వారి పరాజయం తప్పదు, ఇవిఎంలపై నిందలూ తప్పవని స్పష్టం చేశారు.

# మోడీ ధ్యానం కోసం భారీ భద్రతా ఏర్పాట్లు

**కన్యాకుమారి:** ప్రధాని నరేంద్ర మోడీ సందర్శనను పురస్కరించుకుని కన్యాకుమారిలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయన భద్రత కోసం 2,000 మంది పోలీసులు, వివిధ భద్రతా ఏజెన్సీలతో మోహరించనున్నారు. స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేసేఉందకు ప్రాని మోడీ గురువారం కన్యాకుమారి రానున్నారు. 2019లో కూడా ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానంలో కూర్చున్నారు. మే 30న లోక్‌సభ ఎన్నికల ప్రచారం పరిసమాప్తం అయిన సందర్భంగా ప్రధాని మోడీ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని బిజెపి నాయకులు తెలిపారు. మే 30 సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం వరకు ధ్యాన మండపం వద్ద 45 గంటల పాటు ధ్యానం చేస్తారని వారు తెలిపారు. ప్రఖ్యాత హిందూ ధర్మ ప్రచారకుడు, సాధువు స్వామి వివేకానంద ఈ ధ్యాన మండపంలోనే భారత మాత గురించి తన దార్శనికతను పొందారని ప్రజలు విశ్వసిస్తారు. మోడీ కన్యాకుమారి సందర్శనను పురస్కరించుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. రాక్ మెమోరియల్, బోట్ జెట్టీ, హెలిప్యాడ్, ప్రభుత్వ అతిథి గృహం వద్ద భద్రతా ఏర్పాట్లను తిరునల్వేలి రేంజ్ డిఐజి ప్రవేష్ కుమార్, ఎస్‌పి ఇ సుందరవదనం బుధవారం పర్యవేక్షించారు. ప్రధానికి చెందిన ప్రత్యేక భద్రతా బృందం కూడా ధ్యాన మండపం చేరుకుని భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసింది. హెలికాప్టర్ ల్యాండింగ్ పరీక్షలను కూడా జరిపింది. అంతర్జాతీయ పర్యాటక పటంలో ఉన్న కన్యాకుమారి, చుట్టుపక్కల దాదాపు 2,000 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు.



## అరెస్టును సవాల్ చేసిన బిభవ్ కుమార్..

# స్వాతి మాలివాల్‌పై దౌర్జన్యం కేసు



న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసంలో ఈ నెల ప్రథమార్ధంలో ఆప్ ఎంపి స్వాతి మాలివాల్‌పై దౌర్జన్యం ఆరోపణ సందర్భంగా తన అరెస్టును సవాల్ చేస్తూ సిఎం అర్వింద్ కేజ్రీవాల్ సన్నిహిత సహాయకుడు బిభవ్ కుమార్ బుధవారం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన అరెస్టు అక్రమమని, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి) సెక్షన్ 41ఎ నిబంధనల ఉల్లంఘన అని, చట్టానికి వ్యతిరేకమని ప్రకటించవలసిందని బిభవ్ కుమార్ తన పిటిషన్‌లో కోరారు. తన 'అక్రమ' అరెస్టుకు 'సముచిత పరిహారం' ఇవ్వాలని, తన అరెస్టు నిర్ణయంలో ప్రమేయం ఉన్న దోషులైన అధికారులపై శాఖానుగత చర్య తీసుకోవాలని కూడా ఆయన కోరారు. బిభవ్ కుమార్ బెయిల్ అభ్యర్థనను ఢిల్లీలోని ఒక సెషన్స్ కోర్టు సోమవారం తిరస్కరించింది.

ఎఫ్ఐఆర్ దాఖలులో మాలివాల్ 'ముందస్తు ప్రమేయం' ఉన్నట్లు కనిపించడం లేదని, ఆమె ఆరోపణలను 'తోసిరాజనలేం' అని కోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 13న సిఎం అధికార నివాసంలో తనపై బిభవ్ కుమార్ దౌర్జన్యం చేశారని రాజ్యసభ ఎంపి స్వాతి మాలివాల్ ఆరోపించారు. కుమార్‌ను ఈ నెల 18న అరెస్టు చేశారు. ఒక మేజిస్ట్రేట్ కోర్టు అదే రోజు కుమార్‌ను ఐదు రోజుల పాటు పోలీస్ కస్టడీకి పంపింది.

# కేజ్రీవాల్‌కు భారీ షాక్....

## బెయిల్ పొడిగింపు పిటిషన్ విచారణకు సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. తనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులు పొడిగించాలంటూ సుప్రీంకోర్టులో కేజ్రీ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. అయితే కేజ్రీవాల్ చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకునేందుకు సుప్రీం నిరాకరించింది. ఆయన వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టబోమని బుధవారం స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించేందుకు కేజ్రీవాల్ ఇదివరకే అవకాశం ఇచ్చినందున ఈ పిటిషన్‌ను విచారించడం సాధ్యం కాదని కోర్టు రిజిస్ట్రీ తెలిపింది. అంతకుముందు కేజ్రీ చేసిన అభ్యర్థనను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. పిటిషన్‌ను ఎప్పుడు విచారించాలన్న అంశంపై సీజేఐ చంద్రచూడ్ నిర్ణయం తీసుకుంటారని సుప్రీంకోర్ట్ వెకేషన్ బెంచ్ మంగళవారం వెల్లడించింది. ఈ పిటిషన్‌ను మధ్యంతర బెయిల్‌ను విచారిస్తున్న బెంచ్ ఉన్నప్పుడు గతవారమే ఎందుకు దాఖలు చేయలేదని కోర్టు ప్రశ్నించింది. కాగా, లిక్కర్ పాలసీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం మే 10న కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూ 1 వరకూ బెయిల్ మంజూరు చేసింది. ఇక జూన్ 2న ఆయన లొంగిపోవాల్సి ఉంది. అయితే, తీవ్రమైన అనారోగ్య కారణాల దృష్ట్యా తనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరో 7 రోజులు పొడిగించాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో మరో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. తనకు అత్యధిక షుగర్ ఉంది. హై కెటోన్లు, బ్లడ్ గ్లూకోస్ మోతాదులు, ఉన్నట్లుండి 6 నుంచి 7 కిలోల బరువు తగ్గడం, ప్రాణాంతక పరిస్థితులు వంటివి ఉన్నందున తన బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో శుక్రవారం పిటిషన్ వేశారు. అయితే ట్రయల్ కోర్టు అవకాశం ఉన్నప్పుడు సుప్రీంకోర్టుకు ఎందుకు అని పేర్కొంటూ పిటిషన్ అర్హతను ప్రశ్నించారు.



## కాంగ్రెస్ పెద్దల ఒత్తిడితో ఫోన్ ట్యాపింగ్ కేసు

# నీరుగార్చవద్దు

### : లక్ష్మణ్

ఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ విషయంలో కెసిఆర్ ప్రభుత్వం దేశద్రోహానికి పాల్పడిందని బిజెపి ఎంపి లక్ష్మణ్ తెలిపారు. ఢిల్లీలోని బిజెపి ఎంపి లక్ష్మణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు కెసిఆర్ ప్రభుత్వానికి ఎవరిచ్చారని, ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఎందుకు మెతక వైఖరి ప్రదర్శిస్తోందని అడిగారు. కాంగ్రెస్ పెద్దల ఒత్తిడితో కేసును నీరుగార్చవద్దని సూచించారు. గత పది సంవత్సరాల నుంచి పోలీస్ వ్యవస్థ బిఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా పని చేసిందని, ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసిందని ఎంపి లక్ష్మణ్ మండిపడ్డారు. అటు బిజెపి, ఇటు కాంగ్రెస్ నాయకులను ఫోన్లు ట్యాప్ చేయడంతో పాటు ఆర్థిక వనరులను దెబ్బతీసిందని దుయ్యబట్టారు. వాంగ్మూలంలో హరీష్ రావు, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పేర్లు బయటకు వస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ డిసెంబర్ 9 నుంచి అగష్టు 15కు వాయిదా వేయడంతో తెలంగాణ ప్రజలు సహించడం



లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఐదు సంవత్సరాలు కొనసాగాలని, హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కనుమరుగైపోయిందని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పరిస్థితి కూడా అలాగానే ఉందన్నారు. దేశంలో ఇండియా కూటమికి సీట్లు గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితులు లేవన్నారు. దేశంలో కాంగ్రెస్ 40 లోక్‌సభ స్థానాలు గెలిచే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందని ఎంపి లక్ష్మణ్ ప్రశ్నించారు.

# సంపాదకీయం

గురువారం, మే 30, 2024

## పర్వతారోహణ క్రీడకు ఆదరణ...!

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నారే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్దమా' పర్వతమని పిలుస్తారు. 1830– 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్–రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా–నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఎటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్–రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా–నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఎటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది.






## లయన్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,29 :** లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ, లయన్స్ క్లబ్ ఆఫ్ కథలాపూర్ సంయుక్త నిర్వహణలో జోన్ చైర్మన్ లయన్ అల్లాడి శోభ ప్రవీణ్ అధ్వర్యంలో బుధవారం కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో సుమారు 108 మందికి ఉ చితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, సుమారు 60 వేల రూపాయల వివిధ రకాల మందులను పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్ల బృందం క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ దిలీప్ రావు, ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ అనూప్ రావు, డాక్టర్ స్వాతి అనూప్, ఐఎంఏ అద్యక్షులు లయన్ డాక్టర్ రేగొండ రాజేష్, డాక్టర్ రేగొండ ప్రియాంక, డాక్టర్ గంద్ర అన్వేష్, డాక్టర్ శృతి, డాక్టర్ ఒడ్నాల నరేష్ లు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్స్ వంటి స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరాల ద్వారా పేదలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వనపర్తి చంద్ర మోహన్ రమ్య, కుందారపు మహేందర్ ప్రేమలత, ట్రెసరర్ లు కొండబత్తిని కృష్ణ ప్రసాద్ రాధిక, లయన్ లీడర్స్ పిఆర్వోలు అల్లాడి ప్రవీణ్, శోభ, ఆడెపు మధు, కమల, ఎలిమిల్ల ఉషాకిరణ్, రజని, వడ్డేపల్లి శ్రీనివాసన్, పోతని ప్రవీణ్ కుమార్, గుంటుక సురేష్ బాబు, మంచాల జగన్, లయన్ సభ్యులు ఏలేటి లక్ష్మారెడ్డి, శ్రీగద్దె నరేంద్ర, గుంటుక మహేష్, మండలోజు రవీందర్, పడాల నారాయణ గౌడ్, పిడుగు గుణాకర్ రెడ్డి, కొమ్ముల జలపతి రెడ్డి, కొత్త సునీల్, పోలాస రవీందర్, గంద్ర రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ బూసి రామచంద్రారెడ్డి గ్రామములో 15వ వర్ధంతి సభ

**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 29):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం ఐనోల్ గ్రామానికి చెందిన కామ్రేడ్ బూసి రామచంద్రారెడ్డి15వ వర్ధంతి సభను సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మణిపాల్ రెడ్డి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. గ్రామస్తులు పూలతో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ రామచంద్రారెడ్డి గొప్ప భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేదల కోసం పనిచేయడానికి సిపిఎం పార్టీని ఈ ప్రాంతంలో గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగిరేయడానికి ముందుకు వచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు రామచంద్రారెడ్డి బతికిన కాలంలో గ్రామంలో సంపత్తి భోజనాలు ఏర్పాటు చేసి ఎక్కువ తక్కువలు లేకుండా అందరూ కలిసి భోజనం చేసే వాళ్ళు అని అన్నారు. రామచంద్రారెడ్డి నక్సలైట్లు వచ్చి బెదిరించిన భయపడని గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ నాయకులను అంతయ్య రహీం, సుధాకర్ రెడ్డి ,కొట్టే నిరంజన్, వీళ్ళందర్నీ కూడా నక్సలైట్లు పొట్టన పెట్టుకున్నారని అన్నారు. రామచంద్రారెడ్డి బ్రతికినంత కాలం పేదల కోసమే బ్రతికినాడని, ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలు ఉదయం ఒక



పార్టీలో ఉండి సాయంత్రం మరో పార్టీకి మారుతున్నారు. కానీ రామచంద్రారెడ్డి తన 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎర్రజెండా వారసత్వాన్ని కొనసాగించినాడని అన్నారు. అయినవోలు గ్రామంలో పేదలకు భూములు పంచినటువంటి నాయకుడని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిని తిండి పైన కట్టే బట్టల పైన ఆంక్షలు విధిస్తున్నారు పేదల పైన అనేక భారాలు మోతి ధరలను విపరీతంగా పెంచుతున్నారని అన్నారు. పెట్రోలు డీజిల్ ధరలు ఫలితంగా పెంచడం జరిగిందని, మనం తాగే పాలు పెరుగు మీద కూడా జీఎస్టీ విధించే బారాలు మోపడం జరిగిందని అన్నారు. రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్యజ్ వెంకటయ్య, బుల్లు చిన్నయ్య, హెంమ్లా నాయక్ గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం

### - డీఈఓ గోవిందరాజులు



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 29):** నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం బడిఈడు పిల్లలను బడుల్లో చేర్పించడం, విద్యార్థుల నమోదును పెంచడం కోసం రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల పరిధిలో జూన్ 3 నుంచి జూన్ 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 3 నుంచి జూన్ 19వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఎన్రోల్మెంట్డ్రైవ్ను చేపడుతామని చెప్పారు. జూన్ 12 నుంచి బడులు పునఃప్రారంభమవుతాయని, ఈ సందర్భంగా పండుగ వాతావరణంలో బడులను తెరువాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి ప్రభుత్వ బడిపై వారికి భరోసాకల్పించాలన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్, మున్సిపల్, డిఆర్డిఏ, లేబర్, వైద్య ఆరోగ్య, అన్ని సంక్షేమ శాఖలు, మహిళా సమైక్య సంఘాలతో సమన్వయం చేసుకుంటూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, స్వయం సహాయక బృందాలతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు భారీగా నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య, పాఠశాల విద్యార్థుల గత విజయాలను వివరించి పిల్లలను ఆకట్టుకునే ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అంగన్వాడీ టీచర్లతో ప్రత్యేకంగా మాట్లాడి.. పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదయ్యేలా చూడాలని చెప్పారు. గ్రామస్థాయిలో అందరినీ బడిబాటలో భాగస్వామ్యం చేయాలన్నారు.బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదు అయ్యేలాప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు చూడాలని ఆయన కోరారు.బడిబాట కార్యక్రమంలో నిర్వహించాల్సిన రోజు వారిగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని డిఇఓ గోవిందరాజులు సూచించారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో గాయత్రి నర్సింగ్ హోమ్ ను ఆకస్మిక తనిఖీ

**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (మే29)** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.పల్వన్ కుమార్ నేడు వికారాబాద్ పట్టణం లోని గాయత్రి నర్సింగ్ హోమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందిబి. తనిఖీలలో నర్సింగ్ హోమ్ లో జరిగే ప్రసవాలు అన్ని కూడ సీజెరియన్ ప్రసవాలు జరిగినట్లుగా గుర్తించడం జరిగింది మరియు పేషెంట్ కేసు షీట్స్ కూడా అసంపూర్తిగా నమోదు చేసినట్లు గుర్తించడం జరిగింది.ఆసుపత్రి యాజమాన్యానికి,సీజీరియన్ ప్రసవం చేయడానికి గల కారణాలు కేసు షీట్ లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించడం జరిగింది మరియు ఆసుపత్రిలో జరిగిన ప్రసవాలు అన్ని కూడా సీజీరియన్ ప్రసవాలు కావడానికి గల కారణాలు తెలియ చేయాల్సిందిగా ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసు ఇవ్వడం జరిగింది.ముఖ్యంగా జిల్లా పరిధిలోని %స్త్రవఎవఅశీఎశీశ్రీశీస్త్రఱర్% లు అందరు కూడా ఖచ్చితంగా సాధారణ ప్రసవాలు జరిగే విదంగా జాగ్రత్త వహించాలి సీజీరియన్ ప్రసవాలను ప్రోత్సాహించకూడదు. తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే సీజీరియన్ ప్రసవాలు చేయాలి మరియు పేషెంట్ కేసు షీట్ లో పూర్వ మరియు ప్రస్తుత గర్భస్థ చరిత్ర, అలాగే ఆపరేషన్ థియేటర్ నోట్స్, చికిత్స మరియు డిశ్చార్జ్ సమ్మరీ కచ్చితంగా నమోదు చేయాలి.ఇండికేషన్స్



ఉన్నప్పుడు మాత్రమే సీజీరియన్ ఆపరేషన్లు చేయాలి. అనవసరంగా సీజీరియన్ ప్రసవాలు చేయకూడదు.%జశ్రీఱఅఱఝశ్రీ వర్ఖఎ–శ్రీఅంష్ట్రఎవత్ ఖష్% -2010 ప్రకారం %జ–ంవష్ఱశీఅ% నిబంధనలు ఉల్లంఘించిన %స్త్రవఎవఖఎశీశ్రీశీస్త్రఱర్% లు మరియు ఆసుపత్రియజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు మరియు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో %ణవీడనూ% గారి తో పాటు %వీజ౧% ప్రోగ్రాము అధికారి డాక్టర్. సాయి బాబా మరియు %౧%. శ్రీనివాసులు డిప్యూటీ మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసి అందించాలి

### – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29 :**స్థానిక పాపన్నపేట మండలం లోని పోచంపల్లి లో మహిళ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని బుదవారం కలెక్టరు సందర్శించరు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసే అందించాలని పాఠశాల పున ప్రారంభం అయ్యే లోపు ఏకరూప దుస్తులు తయారు చేసే పాఠశాల ప్రారంభం ఆయన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు ఆర్ ఐ నాగరాజు సంబంధిత స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జూన్ 5,6 తేదీల్లో అచ్చంపేట పట్టణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో సర్జికల్ క్యాంప్కరపత్రాల విడుదల



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 29):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో జూన్ 5 6 తేదీల్లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి సతీమణి అమ్రాబాద్ మండల జడ్పిటిసి డాక్టర్ అనురాధ ఆధ్వర్యంలో ఉచిత సర్జికల్ క్యాంప్ నిర్వహిస్తున్నారని నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామంలో బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ ఉచిత సర్జికల్ క్యాంపుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారుఈ అవకాశాన్నీ అచ్చంపేట నియోజకవర్గం లోని పలు గ్రామాల, మండలాల ప్రజలు పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.క్యాంప్ కు వచ్చిన వారికి పలు రకాల టెస్టులు, అవసరం ఉన్నవారికి ఆపరేషన్ కూడా చేస్తారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగమయ్య యాదవ్, మరియు నాయకులు బూషిరాజు మల్లయ్య, గుద్దటి బాలరాజు, కాసిరెడ్డి కళావతమ్మ, గజ్జె సైదులు గౌడ్, వంగ వెంకట్ రెడ్డి, నిలిపాశ, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లాలు గౌడ్, గౌసు, నిరంజన్, బాలస్వామి, ఇబ్రహీం పాషా తదితరులు ఉన్నారు.

## పోలీస్ యాక్ట్ ను అతిక్రమించరాదు

### - చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్



**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 29** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం పోలీస్ యాక్ట్ అమలులో ఉందని,పోలీస్ యాక్ట్ ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఏలాంటి ఊరేగింపు కార్యక్రమాలు, సమావేశాలు, సదస్సులు ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన వేద స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు




**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29:** బిక్కనూర్: కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియం లో జరిగిన అథ్లెటిక్స్ జిల్లాస్థాయి పోటీలలో వేదా స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. 100 మీటర్ల పరుగు పందెంలో 16 సంవత్సరాల బాలికల విభాగంలో శ్రీనిధి రెండవ బహుమతిని మరియు 14 సంవత్సరాల బాలుర విభాగం లో గూడూరి శ్రీజిత్ మూడో బహుమతి సాధించడం జరిగింది. వీరికి కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి మరియు సెక్రెటరీ అనిల్ కుమార్ లు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వేద స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్లు దాసరి నాగరాజు , సలీం లు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులను తయారుచేయడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు

# బడిబాట కార్యక్రమానికి సన్నద్ధం కావాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- పాఠశాలలు తెరిచే నాటికి యూనిఫామ్ సిద్ధం చేయాలి
- నాణ్యమైన గుణాత్మక . విద్య ప్రతి విద్యార్థికి అందించడమే లక్ష్యం
- పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ జిల్లాలకు సరఫరా అయిన స్థితి



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29:**
హైదరాబాదు నుండి విద్యాశాఖ విధివిధానాలపై జిల్లా కలెక్టర్లతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహణ. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్. బుధవారం విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలోని జిల్లా కలెక్టర్లతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు అమలు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల పురోగతి, పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వటం,బడిబాట కార్యక్రమం నిర్వహణ, సంబంధిత విషయాలపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ పలు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలని ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలి, వారికి విద్య అందాలి, అనే దృఢ సంకల్పంతో అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, సరఫరా విధానాన్ని విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తులు త్వరితగతిన మహిళా సంఘాల ద్వారా కుట్టించి నిర్దేశిత గడువు తేదీలోగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తుల పనులు జిల్లాల వారీగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికిమూడు కేటగిరీలు వారీగా విద్యార్థిని విద్యార్థులను గుర్తించాలని బడులు తెరిచే సమయానికి అంతా సిద్ధం చేసుకోవాలని పలు సూచన చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఏర్పాటు చేసిన సెల్ కాన్ఫరెన్స్లోమెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకరూపు దుస్తుల విషయంలో జిల్లాకు ఇచ్చిన 78,000 లక్ష్యంగా మహిళ స్వశక్తి సంఘాల 900 టైలర్స్ కుట్టు పని నడుస్తుందాన్నారు. మహిళా సంఘాలు 900 మంది దర్జీలను ఏర్పాటు చేసుకుని ప్రతిరోజు 9000 యూనిఫార్మ్స్ కుట్టే విధంగా చర్యలు చేపట్టాలని సమయం దగ్గర పడుతున్నందున త్వరితగతిన యూనిఫార్మ్స్ అందివ్వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో లక్ష్యాన్ని పూర్తి ఛేదించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా పాలన యంత్రాంగం సందర్శించి పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని పంచాయతీ సెక్రటరీలు మండల విద్యాశాఖ అధికారుల సమన్వయం సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆ సమావేశంలో ఈ విద్యా సంవత్సరం చేపట్టబోయే విధివిధానాలపై చర్చించి బడిబాట కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందించడం జరుగుతుందని చెప్పారు. విద్యా విధానాలను ప్రతిరోజు చేపట్టబోయే కార్యక్రమాలను వాట్సాప్ గ్రూప్ లో పొందుపరచాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగా విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

- విత్తనాల కోసం చెప్పులు క్యూ లైన్ లో పెట్టిన రైతులు
- మెదక్ జిల్లా తూప్రాన్ విత్తనాల దుకాణం వద్ద రైతులు



**తెలంగాణ కెరటం. ఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29:**
మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రానికి జీలుగు విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. గత పక్షం డీలర్ల వద్దకు వచ్చి విత్తనాలు కొనుగోలు చేస్తున్న రైతన్నలు బుధవారం సైతం పెద్ద ఎత్తున తరలివచ్చారు. వచ్చేనెల మొదటి వారంలోనే రుతుపవనాలు రానుండడంతో పాటు వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించడంతో ఇప్పటికే భూములను సిద్ధం చేసుకున్న రైతులు, ఆయా రకాల పత్తి విత్తనాల కోసం గంటల తరబడి చెప్పులు క్యూ లైన్ లో పెట్టి నిలబడుతున్నారు. ప్రభుత్వం పట్టించు కొని రైతులకు విత్తనాలు తొందరగా అందే లాగా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులకు జీలుగు విత్తనాల కోసం పర్టిలైజర్ దుకాణాల చుట్టూ తిరుగుతున్న స్టాక్ లేదుఅంటు సమాధానం చెపుతున్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు స్టాక్ వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు..

# వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీనివాసపురం 8 వ వార్డు లో మరణించిన రేగు బాలస్వామి

- కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి......**
వనపర్తి పట్టణంలో 8 వ వార్డు శ్రీనివాసపురం చెందిన రేగు బాలస్వామి గుండెపోటుతో మరణించడం జరిగింది వార్డుకు చెందిన స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా , మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఉమ్మల రాములు పోలికల బాలస్వామి గజ్జల నరసింహ బొంగిని శివ పసుల సురేష్ మండ్ల గోపాల్ ఉమ్మల్ల శాంతన్న డి తిరుపతి వినయ్ జి రాములు రేగు శాంతన్న రేగు సాయిలు పుట్ట మధు శశాంక్ సాగర్ అందరు కలిసి మరణించిన రేగు బాలస్వామి మృతదేహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది

# షాద్ నగర్ లో అట్టహాసంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకల లో పాల్గొన్న బక్కని

- ఎన్టీఆర్ మహనీయుడు

**తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ (ప్రతినిధి)**
,పట్టణ పరిధిలోని బుచ్చిగూడా రోడ్డు బి.వి.రావు నగర్ కమ్యూనిటీ హాల్ నందు 101 వ జయంతి వేడుకలను షాద్ నగర్ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి "మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు" మాట్లాడుతూ.. తెలుగునేల పులకించి పోయే తెలుగు బిడ్డ, తెలుగు ప్రజలందరి చేత అన్నగారు అనిపిలిపించుకున్న మహానేత, దక్షిణ భారతదేశంలో పుట్టిన ముద్దుబిడ్డ చరిత్ర మరువని యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని తెలుగు నేల ఉన్నంత వరకూ ఆయన చిరస్మరణీయుడనీ, తెలుగు వారి సామాజిక రాజకీయ జీవనంలో ఎన్టీఆర్‌ది ఓ కీలక ఘట్టం అనీ ఆ మహానాయకుడి శత జయంతి ఉత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకుంటున్నారనీ కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఆయన చేసిన గొప్ప సేవలను తెలుగు ప్రజలు



ఎన్నటికీ మర్చిపోరని కొనియాడారు. ఆయన ఆలోచనలు అజరామరం.. ఆయన నాయకత్వం అద్భుతాల నిలయం.. ఆయన దారి అనితరసాధ్యం.. అంటూ కీర్తించారు. భారతీయ సినిమాపైనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ చెరగని ముద్రవేసి తనదైన చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అనీ, కృషి ఉంటే మనుషులు రుషులవుతారనే పదానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి చరిత్రలో యుగ పురుషుడిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ శత జయంతి అందరికీ పండగ లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు పాతూరి సత్యనారాయణ, పినపాక ప్రభాకర్ , గుదే వసంత రావు, మలినేని శ్రీను, కాకానీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకే లింకు తో నయా మోసాలు

- బ్యాంకు ఖాతాలు కాళీ చేస్తున్న నేరగాళ్లు
- రామాయంపేటఎస్.ఐ.రంజిత్ కుమార్




**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29:**
నకిలీ వెబ్సైట్లతో సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయని మెదక్ జిల్లా రామాయపేట ఎస్ ఐ రంజిత్ కుమార్ బుధవారం తెలిపారు. నకిలీ వెబ్ సైలెతో సైబర్ నేరాలు చేయడం జరుగుతుందన్నారు. లింకులు పంపి ట్రాప్ చేస్తున్న కేటుగాళ్లు అని ఆయన ప్రజలకు సూచించారు. బ్యాంకు ఖాతాలోని సొమ్ము మొత్తం స్వాహా చేస్తున్న వైనాలు ఉన్నట్లు తెలిపారు. అపరిచితుల నెంబర్ల నుంచి వచ్చిన కాల్స్ ను ఎట్టి పరిస్థితిలో లిఫ్ట్ చేయరాదని ఆయన ప్రజలకు సూచించారు. ఓటిపిలు కొన్ని సందర్భాల్లో ఓటీపీలు వివరాలు కొత్తవారికి షేర్ చేయకండి అని ఆయన కోరారు. కేవైసీ వివరాల కోసం బ్యాంకు ఎప్పుడు లింకులు పంపవని గుర్తుంచుకోవాలన్నారు. స్క్రీన్ మిర్రరింగ్ యాక్సెస్ తో కూడిన ఏపీకే ఫైల్స్ లింకులతో ఉచ్చులోకి పడరాలని ఆయన కోరారు. అవాన్షిత అవాంచిత యాప్స్ ను గుర్తించే ఎం- కవచ్2 టు యాప్ డౌన్లోడ్ చేసుకోరాదని ఆయన కోరారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు ఎక్కువ శాతం దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన వరి ధాన్యం అమ్మిన అనంతరం డబ్బుల కోసం బ్యాంకుల వద్దకు వెళితే మీ ఓటీపీ చెప్పండి వెంటనే డబ్బులు వస్తాయి అంటూ రైతులకు కుచ్చుటోపి పెడుతున్నట్లు తెలిసింది.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కటిన చర్యలు




**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : మే 29**
కౌటాల మండలంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా ప్రజలకు ఇబ్బంది కలిగించిన చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని పోలీసు అన్నారు. సిఐ శాదిక్ పాషా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శాధిక్ పాషా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న గాని బాటసారులకు ఇబ్బంది కలిగించడం గాని చేయవద్దని, ఎవరైనా అలా చేసిన యెడల వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సాయంత్రం గ్రామ పరిసర ప్రాంతాల్లో మలుపులు వద్ద మద్యం త్రాగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని, అలా ప్రజలకు ఎక్కడైనా ఇబ్బంది కలిగితే వెంటనే అక్కడికి వచ్చి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రజలు మద్యం బహిరంగ ప్రదేశాల్లో సేవించే వారి పట్ల సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపిన డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కౌటాల సర్కిల్ పరిధిలోని సిర్పూర్,చింతల మానెపల్లి, బెజ్జూర్ మండలాల్లో బహిరంగ ప్రదేశాల్లో మందు తాగడంపై ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందని, వారు నిత్యం, సాయంత్రం పూట వేళలో బహిరంగ ప్రదేశాల్లో పర్యటిస్తున్నారని, ఎవరైతే మద్యం తాగుతూ పట్టుబడితే వారిని తీసుకొచ్చి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

# సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పతాకావిష్కరణ





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29:**
గ్రామం/మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజాప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాలి. అన్ని శాఖల ప్రభుత్వాధికారులు కార్యాలయ సిబ్బందికి జూన్-02ఆదివారం ప్రభుత్వ సెలవు రద్దుప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ కాంతులతో వెదజిల్లాలి, లైటింగ్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ ఉపన్యాసాలు లేవు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జూన్ 02 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్వే వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి లోబడి వేడుక నిర్వహించాలని తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడి 2024 దశాబ్ద సంవత్సరం కావడంతో జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ గావించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల పాలన ముగిసిన సందర్భంలో ప్రత్యేక అధికారుల ద్వారా పతాకావిష్కరణ ఉంటుందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ అలంకరణ చేయాలని, అందరిని ఆహ్వానించాలని ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరు కూడా ప్రవర్తించవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు / మేయర్లు / జెడ్పి చైర్పర్సన్లు, చైర్పర్సన్ డి సి సి బి, డి సి ఎం ఎస్ మున్సిపల్ చైర్పర్సన్ల కార్యాలయాల అధిపతులు వంటి ప్రముఖులందరూ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండానుఆవిష్కరించవలసిందిగా వివరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి రాజకీయ ఉపన్యాసాలకు అవకాశం లేదన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు లేదన్నారు. సమీకృత కలెక్టర్ కార్యాలయం లో జూన్ 2 న ఉదయం 9 గంటలకు కలెక్టర్ చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాములు మృతి సీపీఐకి తీరని లోటు

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి మే 29:**
సీపీఐ పార్టీ ఆకునూరు గ్రామ శాఖ మాజీ కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకుడు మేడబోయిన రాములు (58) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు బుధవారం ఆయన మృతదేహం పై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏఐటీయూసీ అనుబంధం హమాలీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్మాణం కోసం ఇంతగానో కృషి చేశారని, గత 15 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ నిర్వహించిన అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యుడిగా, మేస్త్రి సంఘం మండల అధ్యక్షుడిగా, సీపీఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా రెండు సార్లు పని చేశారని గుర్తు చేశారు. ఒక నిబద్ధత గల కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా వ్యక్తిగత ప్రయోజనాల కన్నా పార్టీ ప్రయోజనాలే మిన్నగా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన ఏకైక వ్యక్తి రాములు అని ఆయన సేవలను కొనియాడారు.



ఆయన మృతి కార్మిక వర్గానికి సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల నాయకులు బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ, బోయిని నర్సయ్య, అమరగొండ నర్సింహులు, బూర్గుల వీరయ్య, కోయినేని కనకయ్య, కడారి నర్సింహులు, కోయినేని యాదయ్య, సత్తని నర్సయ్య, బోయిని పోశెట్టి, బోయిని పర్శరాములు, అమరగొండ రాజయ్య, కడారి కిష్టయ్య, కడారి నర్సింహులు, కోయినేని శ్రీనివాస్, కడారి సాయిబాబా, మల్లయ్య, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ ఎస్సైగా కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (మే29)

మంచిర్యాల జిల్లా ,తాండూర్ సబ్ ఇన్స్ పెక్టర్ గా చిలుముల కిరణ్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు మంచిర్యాల సి సి ఎస్ లో ఉన్న కిరణ్ కుమార్ కు తాండూర్ లో పోస్టింగ్ ఇచ్చారు. గతంలో భీమిని, తాళ్లగురజాల, తాండూర్ ఎస్సైగా పనిచేసిన అనుభవం ఆయనకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. చట్టం ముందు అందరు సమానమైన ని అన్నారు. పేకాట, జూదం, అసాంఘిక కార్యకలాపాలపై ఉ క్కుపాదం మోపుతానన్నారు.

## లక్ష్మీ నరసింహ జిల్లా మహిళా సమైక్య క్యాంటీన్ సందర్శించిన ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29:

కామారెడ్డి కలెక్టరేట్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ జిల్లా మహిళా సమైక్య క్యాంటీన్ ను బుధవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని సునీత సందర్శించారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. టీ పౌడర్ ను చూశారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు. సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు రాజమణి, శోభ, లక్ష్మి, సులోచన, పుష్ప, లక్ష్మి డిపిఎం సుధాకర్, ఏపీఎం రాజేందర్, ప్రతినిధులు సంతోష్, రవీందర్ పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావును సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,29

: ఇటీవల విదేశీ పర్యటన ముగించుకొని నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగరావును కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కోరుట్ల నియెజకవర్గ అధ్యక్షుడు ఇట్యాల రాజేందర్, కోరుట్ల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మీసాల గంగరెడ్డిలు బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు నయీం, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, సీనియర్ నాయకులు అడేపు మధు, దాసరి రాజశేఖర్, కౌన్సిలర్లు గుండోజి శ్రీనివాస్, ఎంబేరి నాగభూషణం, సంగ లింగం తదితర కాంగ్రెస్ నాయకులు వున్నారు.

## బ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా పాలెపు రామకృష్ణ శర్మ

**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,29:** కోరుట్ల పట్టణ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా రెండు సంవత్సరాల కాలవరివింతికి పాలెపు రామకృష్ణ శర్మ ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, నేరెళ్ల రామ కృష్ణ శాస్త్రి, తత్వాది రాజేంద్ర ప్రసాద్ శర్మలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా రాము శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘ పటిష్టతకు పాటు పాడుతానని, సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



# విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు కొరత లేదు

### - మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పి ఎస్ సి సి కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాల వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29:

ఖరీఫ్ సీజన్ సాగు కోసం జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పి ఎస్ సి సి కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాల వివరాలను మరియు సీడ్ అండ్ ఫెర్టిలైజర్స్ గురించి అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సాగు పై ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వరి 3,73, 509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు.దీనిలో ముఖ్యంగా వరిపంట 327113, ప్రత్తి 40 619 ఎకరాలు, మొక్కజోన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు ఇతర పంటలు 1832 ఎకరాలు సాగు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు.ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రైతులకు ఎరువులు దుకాణాల డీలర్లు ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు.ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. రైతులు డీఏపీ వాడాలని పిలుపు నిచ్చారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని వివరించారు. అనంతరం డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు. పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 కంటాళ్ళు అవసరం అవుతామని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని. దీనికి గాను ఇప్పటి వరకు 4462.7 3లోంటాళ్ళు వచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగింది. మిగిలిన 1937, 3 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ విస్తరణలో కదలిక

### - ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో పనులు ప్రారంభం
### - త్వరలో ప్రజలకు తొలగనున్న ఇబ్బంద

తెలంగాణ కెరటంవనపర్తి జిల్లా ప్రతినిధి......

వనపర్తి పట్టణంలో సుమారు ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న రోడ్ల విస్తరణ పనులకు మోక్షం కలిగింది. ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాలతో బుధవారం జిల్లా కేంద్రంలో విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. గతంలో రోడ్ల విస్తరణలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో అసంపూర్తిగా పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో పట్టణ ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని గుర్తించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంట్రాక్టర్లకు బకాయి సొమ్ము ఇప్పించేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేయడంతో ఈ మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్లకు డబ్బును రిలీజ్ చేసింది. రూ 25 కోట్ల డబ్బులను కాంట్రాక్టర్లకు ఇప్పించడంతో ఈ మేరకు బుధవారం వనపర్తిలో పెండింగ్ ఉ న్నచోట్ల విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. త్వరలోనే పట్టణ ప్రజలకు




కలుగుతున్న అసౌకర్యాలు ఇబ్బందులు ఎమ్మెల్యే కృషితో తొలగనున్నాయి. ఎన్ని రోజులు ఎమ్మెల్యే మెఘారెడ్డి విస్తరణ పనులు చేపట్టడం లేదని వాదించిన ఇతండవాదులకు ఇదో చెంపపెట్టు నిదర్శనం లిఈ పనులను బుధవారం వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ పరిశీలించారు వనపర్తి లో అసంపూర్తిగా ఉన్న రోడ్ల విస్తరణ పనులను పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉ న్నారని అన్నారు ప్రజల ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అందరూ మెచ్చేలా అభివృద్ధి పనులు త్వరగా తిన పూర్తికానున్నాయని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు

# పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి......

బుధవారం మధ్యాహ్నం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్, 3 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర ఏర్పాట్లు పక్కగా ఉండాలన్నారు. పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు 964 మంది విద్యార్థులు హాజరు కేవలం వన్ సమయానికి కానున్నందున వనపర్తి లో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టిసి బస్సులు సమయానికి నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్ల తో ఏ ఎన్.యం. , ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేయాలని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచె విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ సంచిత్ గంగ్వార్ ప్రత్యక్షంగా హాజరు కాగా అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఇతర శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### - సర్కిల్ సీఐ ఎల్. శ్రీను

**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి మే 29:** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని చేర్యాల సర్కిల్ సీఐ శ్రీను పేర్కొన్నారు. బుధవారం పట్టణలోని విత్తన మరియు ఎరువుల దుకాణాల్లో చేర్యాల ఎస్ఐ దామోదర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్ షాపు నందు స్టాక్ రికార్డులు, బిల్ బుక్కులు పరిశీలించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తన డీలర్లకు



విత్తనాలు పర్మిషన్ ఉన్న కంపెనీ నుంచి మాత్రమే తీసుకోవాలన్నారు. సీడ్ లైసెన్స్ కొనుగోలు దారులకు కనిపించే విధంగా పెట్టాలని, ధరల పట్టిక రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు. అదే విధంగా నిషేధిత బీటీ-3 విత్తనాలు ఎవరైనా అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసి అందించాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తెలంగాణ కెరటం.ఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29:

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లోని పోచంపల్లి లో మహిళ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని బుదవారం కలెక్టరు సందర్శించరు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసే అందించాలని పాఠశాల పున ప్రారంభం అయ్యే లోపు ఏకరూప దుస్తులు తయారు చేసే పాఠశాల ప్రారంభం ఆయన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు ఆర్ ఐ నాగరాజు సంబంధిత స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యూత్ ట్రైనింగ్ సెంటర్ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 28

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మనూర్ మండలం లోని రైపల్లి గ్రామంలో యెస్ బి ఐ ఫౌండషమ్ మరియు భవిష్య భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న ఆర్మీ ట్రైనింగ్ సెంటర్ జరిగిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ పట్లోళ్ల సంజీవ రెడ్డి శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచేసినందుకు చాలా సంతోషంగా ఉందని.నా నియోజకవర్గం లో ఇలాంటి శిబిరం నడవడం గర్వాంగా ఉందని దానికి యెస్ బి ఐ ఫౌండేషన్ మరియు భవిష్య భారత్ సంస్థలకు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి ఆర్మీ శిబిరానికి అమ్మాయిలు రావడం చాలా గర్వాంగా ఉందని.నేను కూడా %చీజజ% క్యాడట్ అని అన్నారు ఇలాంటి శిబిరాలకి ప్రోత్సహం అవసరం అని నేను కూడా ప్రభుత్వం తో మాట్లాడి మీకు సహకరంగా ఉంటానని మొదటి పనిగా నా శాలరీ నుండి 25,000 రూపాయలని డొనేట్ చేస్తున్నని మరియు ఆరోగ్య శిబిరాల గురించి చెప్పారు మీ ఫౌండేషన్ నుండి సగం నిధులు



సమకురిస్తే మిగతా సగం నా స్నేహితులతో మరియు ప్రభుత్వం తో మాట్లాడి సమకూర్చే కృషి చేస్తానని అన్నారు ..కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రామచందర్. ఎంపీటీసీ దొండి రావు.కో ఆప్షన్ సభ్యులు సలీమ్.కరముంగి మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్.జ్ఞానేశ్వర్ పాటిల్ క్యాంప్ నిర్వాహకులు %జీజూ% జగదీష్ సింగ్.క్యాంప్ మ్యానేజర్ జహంగీర్.అసద్ జహీర్.పవన్ తదితరులు పాల్గొన్నారు

## అయోధ్య బాలరాముడి అలంకరణకు దుబ్బాక చేనేత వస్త్రం



దుబ్బాక:మే29,(తెలంగాణ కెరటం)

సిద్దిపేట జిల్లా దుబ్బాక చేనేత వస్త్రఖ్యాతి దేశం నలుమూలలు విస్తరించింది. నూతన వస్త్ర డిజైన్లకు అనుగుణంగా తయారుచేస్తూ దుబ్బాక చేనేత కార్మికులుప్రశంసలు పొందుతున్నారు. సాక్షాత్తు అయోధ్య బాలరాముడి కి దుబ్బాక చేనేత వస్త్రాన్ని ధరించి మరింత ఖ్యాతిని విస్తరింపజేశారు.వారం రోజుల పాటు రోజుకో రంగుతో తయారైన వస్త్రాన్ని బాల రాముడికి అలంకరించేందుకు అర్డర్ను అందుకున్నారు.దుబ్బాకలో ఏర్పాటైన దుబ్బాక హైండ్లూమ్స్ కంపెనీలో తయారైన లినెన్ ఇక్కత్ చేనేత వస్త్రాన్ని (పింక్ కలర్) ఆదివారం అయోధ్య రాముడికి అలంకరించి ప్రశంసలు అందుకున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బోడ శ్రీని వాస్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,అయోధ్య రాముడి అలంకరణకు తాము తయారు చేస్తున్న లెనిన్ వస్త్రాలు ఎంపికకావడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి సోమవారం నుంచి ఆదివారం వరకు వివిధ రంగులతో తయారు చేసిన వస్త్రాలను బాల రాముడికి అలంకరించేందుకు ఢిల్లీకి చెందిన డిజైనర్ మనీశ్త్రోత్రిపాఠి ఎంపిక చేస్తారని ఈ క్రమంలో దుబ్బాకలో తయారైన లెనిన్ చేనేత వస్త్రం డిజైన్లు నచ్చి తమ కంపెనీకి అర్డర్ ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం రెండు రంగులతో కూడిన రెండు డిజైన్ లె నిన్ ఇక్కత్ వస్త్రాలను అందించడం జరిగిందన్నారు. ప్రతి వస్త్రం 12 మీటర్ల పొడవు ఉంటుంద న్నారు. ఆదివారం బాల రాముడికి పింక్ కలర్ వస్త్రాన్ని అలంకరణ చేసే నిబంధన ఉండటంతో తాము తయారు చేసిన పింక్ కలర్ వస్త్రాన్ని రాముడికి అలంకరించినట్లు డిజై నర్తో పాటు ఆలయ కమిటీ సభ్యులు సమాచారం అందించారన్నారు. మరో ఐదు రోజులకు ఐదు డిజైన్లతో కూడిన వస్త్రాలను తయారు చేసి అందజేయనున్నట్లు చైర్మన్ బోడ శ్రీనివాస్ తెలిపారు.గత ఫిబ్రవరిలో ఢిల్లీలో జాతీయ స్థాయిలో కేంద్ర చేనేత, జౌళీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విరాసత్ పేరిట చేనేత చీరల ప్రదర్శనలో దుబ్బాకలో తయారైన లినెన్ చీరకు స్థానం దక్కి దుబ్బాక చేనేత కార్మికులు ప్రశంసలు పొందటం దుబ్బాక గడ్డకు గర్వకారణమన్నారు.

## దాడి చేసిన కానిస్టేబుల్ మరియు ఎస్సై పైన చర్యలు తీసుకోవాలి

### - తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించిన పిడిఎసు,ఉమ్మ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 29**

తాండూర్: ఫిర్యాదు చేయడానికి తాండూర్ స్థానిక పోలీస్ స్టేషన్కు వచ్చిన పిడిఎసు,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ పై తేదీ: 23/05/2024 నాడు కానిస్టేబుల్ సత్తార్ దాడి చేసిన సంఘటనపై దానికి వత్తాసు పలికిన ఎస్సై కాశీనాథ్ పై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని, సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా దాటివేసి ప్రయత్నాలు చేస్తున్నరు తెలియజేయడం జరిగింది. ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని పేర్కొనడం జరిగింది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానమే కదా మరి ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని తెలియజేయడం జరిగింది. అందుకే తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించడం జరిగిందని తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవర్,జిల్లా కార్యదర్శి గీతా మహేందర్, పిడిఎసు,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మరియు జిల్లా సభ్యులు జైపాల్, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు...

## కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించాలి

### -పౌర సరఫరాల ఇంచార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం




**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29:**

కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా సేకరించి వెంటనే మిల్లులకు తరలించాలని, మిల్లర్లు కూడా త్వరగా దించుకోవాలని పౌర సరఫరాల ఇంచార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం కేంద్రం నిర్వాహకులను, మిల్లర్లను ఆదేశించారు. బుధవారం బిక్నూర్ మండలంలోని కచ్చాపూర్ కేంద్రాన్ని, బస్వాపూర్ లోని విజయ గణపతి రైస్ మిల్, పూర్ణిమ రైస్ మిల్, బిక్నూర్ లోని సిద్ధిరామేశ్వర రైస్ మిల్లులను డిప్యూటీ తహసీల్దార్లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మార్చి 26 న 350 కేంద్రాల ద్వారా కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించగా 327 కేంద్రాలలో పూర్తయిందని, ఇంకా 27 కేంద్రాలలో ధాన్యం మాత్రమే మిగిలి ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ ప్రతి రోజు మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, కేంద్రాల%బ% నిర్వాహకులతో సమీక్షిస్తూ త్వరితగతిన ధాన్యం సేకరణ పూర్తయ్యేలా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మానిటరింగ్ చేస్తున్నారని అన్నారు. సేకరించిన ధాన్యానికి 92 శాతం మేర అనగా రూ. 623 కోట్లు రైతుల ఖాతాలో డబ్బులు జమచేశామన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

### - తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

**తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 29 :**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి బుధవారం విడుదల చేసిన ఒక ప్రత్యేక ప్రకటనలో ప్రభుత్వాన్ని



కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వ్యాపారస్తులు కవులు కళాకారులు రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర మాటలకు అందనిది అన్నారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులు అయిన సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు ప్రభుత్వాలు మర్చిపోవద్దు అని యాదగిరి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలైనా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ తెలిపారు.ఇందుకోసం జర్నలిస్టులు అందరూ సంఘాలకు అతీతంగా సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు

## రైస్ మిల్లులలో లారీలు గంటలకొద్దీ వేచి ఉండకుండా త్వరగా ధాన్యం దించుకోవాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29:**

మిల్లర్లను ఆదేశించారు. బుధవారం సదాశివనగర్ మండలంలో పలు రైస్ మిల్లులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు తో కలిసి కొనుగోళ్ల ప్రక్రియ, లోడింగ్, అన్ లోడింగ్ ను పరిశీలించి ఎట్టి పరిస్థితులలో మిల్లులకు వచ్చిన ధాన్యాన్నిఏ రోజుకారోజు దించుకోవాలని, లారీలను వెయిటింగ్ లో పెట్టుకోరాదన్నారు. సదాశివనగర్ లోని బాలాజీ రైస్ మిల్, పద్మావతి రైస్ మిల్, భవాని పల్లిలోని శ్రీ లక్ష్మి ఆగ్రో రైస్ మిల్, అడ్లూర్ యెల్లారెడ్డి లోని శ్రీ సాయి రైస్ మిల్లులను సందర్శించి స్థలాభావాలేమి వల్ల ఆరుబయట ధాన్యం దించుకోవడాన్ని అభినందిస్తూ త్వరగా అన్ లోడింగ్ చేసుకోవాలన్నారు. అనంతరం అడ్లూర్ యెల్లారెడ్డి లోని కేంద్రాలను సందర్శించి తూకం వేసి ఉన్న సంచులను త్వరగా లోడింగ్ చేసి పంపాలని, కల్లాలలో ఉన్న ధాన్యాన్ని తూకంవేయాలని అన్నారు. కుప్రియాల్ కేంద్రం పరిధిలో రైతులు గత రాత్రి ధాన్యం తీసుకురాగా ప్రమాణాల మేరకు కొనుగోలు చేయాలన్నారు. ఇంకా ఈ కేంద్రం పరిధిలో ఆరు ఎకరాల మేర ధాన్యం కోయ వలసి ఉందని, అట్టి ధాన్యాన్ని కూడా పూర్తిగా సేకరిస్తామన్నారు. బుధవారం 88 లారీలు సమకూర్చి 2,120 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామన్నారు. 327 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, ఇంకా 23 కేంద్రాలు మాత్రమే మిగిలిఉన్నాయని చంద్రమోహన్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 53,438 మంది రైతుల నుండి రూ.679 కోట్ల విలువల 3,03,580 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ. 623 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు.

## వికారాబాద్ జిల్లా:-జిల్లా లో రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలి అధికారులకు ఆదేశాలు జిల్లా కలెక్టరు సి. నారాయణ రెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (మే29)

జిల్లా లో రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు వస్తాయని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారుబి. ఈరోజు ఐ డి ఓ సి సమావేశం హాలు నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతు జిల్లా లో వానాకాలం నకిలీ విత్తనాలు కొని రైతులు నష్ట పోకుండా వ్యవసాయ అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, సీడ్ పత్తి విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు,ఇతర పౌరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ,టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని,అందుకే ముందు జాగ్రత్తగా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహి%శీ% చాలని అన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ కోటి రెడ్డి మాట్లాడుతూ రైతులకు




సమావేశాలు ఏర్పాటు చేసి విత్తనాల కొనుగోలు పై రైతులకు పూర్తి అవగాహనా కల్పించాలని,టాస్క్ పోర్స్ టీముల సమన్వయతో ముందుకు వెళ్లాలని అన్నారు. రైతులా దగ్గరకు వెళ్లి ఏ కంపెనీ విత్తనాలు కొన్నారని వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ ప్రోగ్రామ్స్ జరగాలన్నారు.చెక్ పోస్టల దగ్గర చెకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయ అధికారులు, పోలీస్ శాఖా సమన్వయము తో పని చేయాలనీ సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఆర్ డి ఓ లు వాసు చంద్ర, శ్రీనివాస్ ,ఏ డి ఏ లు, ఏ ఓ లు , పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి వికారాబాద్ చే జారి చేయబడినది.

## రైతులకు అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి

- విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు దానికి సంబంధించిన రసీదును ప్రతి ఒక్కరైతు తప్పనిసరిగా తీసుకోవాలి
- డీలర్లు అనధికార విత్తనాలు తెచ్చి అమ్మినచో వారి లైసెన్సును రద్దు చేయడమే కాకుండా వారిపై పోలీసు శాఖ సహాయంతో కఠిన చర్యలు తీసుకుంటాము
- మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్



**దుబ్బాక:మే29,(తెలంగాణ కెరటం)**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన కొనుగోలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.అదేవిధంగా మండలంలోని పలు విత్తన షాపులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు విత్తన ఇన్వాయిసులు మరియు విత్తన నిల్వలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు దానికి సంబంధించిన రసీదును ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా తీసుకోవాని బిల్లు పైన మరియు విత్తన ప్యాకెట్ పైన తయారు తేదీ మరియు కంపెనీ పేరు లాట్ నెంబర్ ధర ఉండాలన్నారు. గ్రామాలలో అనధికారికంగా ఎవరైనా లూస్ విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. డీలర్లు అనధికార విత్తనాలు తెచ్చి అమ్మినచో వారి లైసెన్సును రద్దు చేయడమే కాకుండా వారిపై పోలీసు శాఖ సహాయంతో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి విత్తన డీలరు విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతు యొక్క వివరాలు సంబంధించిన రిజిస్టర్ లో పొందుపరచాలని తెలిపారు. పై విషయాలకు సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారులు అన్ని గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సంతోష్ కుమార్, హరీష్ కుమార్, మహేష్, అస్మా, చైతన్య పాల్గొన్నారు.

## కౌంటింగ్ కు పకడ్బందీ గా ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29:**

స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుదవారం కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాలను పాటిస్తూ కౌంటింగ్ సిబ్బందికి పనిచేయాలన్నారు. ఓట్ల లెక్కింపు ,పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ను పారదర్శకంగా నమోదు చేస్తూ ఎన్నికల సంఘం నియమాలను తుచ తప్పకుండా పాటించాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కౌంటింగ్ వద్ద ఓట్ల లెక్కింపు ను డేమో రూపం లో



సిబ్బందికి చూపించారు.మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి శిక్షణ అందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి , కౌంటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయల పునఃనిర్మాణానికి రూ.31,000/- విరాళం



(తెలంగాణ కెరటం) కొత్తూరు మండల ప్రతినిధి మే29

కొత్తూరు మున్సిపాలిటీ గ్రామ దేవాలయాల నిర్మాణానికి రూ.31,000/-ముప్పై ఒక వెయ్యి క్యాస బాలకృష్ణ విరాళం మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ కు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ్ను దాతల సహకారంతో నిర్మిస్తున్న దేవాలయానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు , మాదారం నరసింహులు , మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గురుకుంట గణేష్, బండి కృష్ణ ,వడ్ల బాలరాజ్, జాంగిర్, బండి శ్రావణ్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

### - సూర్యాపేట మెడికల్ క్లినిక్ లలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారుల దాడులు



తెలంగాణ కెరటం సూర్యాపేటజిల్లా ప్రతినిధి మే 29 : అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా ప్రజారోగ్యానికి నష్టం కలిగించే మెడికల్ క్లినిక్ ల పై చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, లీగల్ అండ్ ఆంటీ క్వకరి మెంబర్ డాక్టర్ ఎం.శేష మాధవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పలు మెడికల్ క్లినిక్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకుండా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను మెడికల్ క్లినిక్ లు గా మార్చి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మోతాదుకు మించి యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు తెలుస్తుందన్నారు.దీంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడడంతో కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ క్లినిక్ లు నిర్వహించే వారిపై 34, 54 ఎన్.ఎం.సి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు లక్ష నుంచి 5 లక్షల వరకు జరిమానా, సంవత్సరం పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ప్రజలు సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలలో కానీ,ఎంబిబిఎస్ చదివిన వైద్యుల వద్ద కానీ చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విత్తనాలు కొనుగోలులో తీసుకోవలసినా జాగ్రత్తల గురించి రైతులకు వివరించినా ఏఈఓ వినోద్



**తెలంగాణ కెరటం మే 29 దర్మపురి నియోజక వర్గ ప్రథినిది**

విత్తనాల కొనుగోలు లో రైతులు తీసుకోవలసినా జాగ్రత్తల గురించి రైతులకు అవగహన కల్పించినా ఏఈఓ వినోద్ జగిత్యాల జిల్లా వ్యవశాయ అధికారి ఆదేశాల మేరకు ఎండపల్లి మండలం గొడిశెలపేట్ క్లష్టర్ పరిదిలోని ఉండెడ మారేడ్ పల్లి ముంజంపల్లి గ్రామాలలోని రైతులకు ఏఈఓ అయ్యోరి వినోద్ విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహనా కల్పించారు ఈ సందర్బంగా వినోద్ మాట్లాడుతు రైతులు విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు కొనేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోని భద్రపరచుకోవాలని .సంచుల మీద ఉండే ఎక్స్ పైర్ డేట్ చూసుకోవాలని లూజు (కుళ్ళ ) విత్తనాలు,ఎరువులు కొనకూడదని బిటి 3 పత్తి విత్తనాలు కొనవద్దని విత్తనాలు ,ఎరువులు లైసెన్స్ ఉన్న షాప్ లలోనే విత్తనాలు కొనాలని ,అపరిచిత వ్యక్తుల దగ్గర కొనవద్దని పంట అయ్యే వరకు అన్ని రసీదులు భద్రంగా ఉంచుకోవాలని .ఏవైనా సమస్య ఉంటె మా వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ అయ్యోరి వినోద్ , ముంజంపల్లి ,మారేడుపల్లి,ఉండేడ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అర్చన ,నందూలాల్ ,రమేష్ మరియు 3 గ్రామాల రైతులు పాల్గొన్నారు

## భద్రకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝూన్సి రెడ్డి



**తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి**

వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝూన్సి రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝూన్సి రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝూన్సి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరు శుఖశంతోషాలతో వర్ధిల్లాలని కోరారు, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## ఈ నెల 31న మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నిక



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29:**

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ రంగనాథ్ రావు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కౌన్సిలర్లు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## తెలంగాణ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్ లో గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా తో సత్కరించారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న దేవాదుల ప్రాజెక్టు పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తొ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించటానికి దేవాదుల ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కనుక ప్రత్యేక చొరవ తీసుకోని చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి కి వినతిపత్రం సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేవాదుల పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.




మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో జరుపబడిన రుద్రాభిషేకం ..లక్షతమలపాకులతో ప్రత్యేక పూజాది అర్చన హెూమ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ లోకవారధి హనుమంతుడు అన్ని విధాలుగా ప్రజలకు ప్రభుత్వానికి మంచి చేయాలని కోరుకున్న అన్నన్నారు ఈ పూజా కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్, వివిధ మండలాల జెడ్పీటీసీ లు పబ్బ మహేష్ గుప్త, బాబ్యా నాయక్ ,సంతోష్ మేఘమాల ,మాజీ జెడ్పీటీసీ చౌటి జగదీష్ ,సీనియర్ నాయకులు నర్సాపూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, సత్యం గౌడ్, సూరారం నర్సింలు, తొంట వెంకటేష్ , నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ బూసి రామచంద్రారెడ్డి 15వ వర్ధంతి సభ



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 29):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం ఐనోల్ గ్రామానికి చెందిన కామ్రేడ్ బూసి రామచంద్రారెడ్డి15వ వర్ధంతి సభను సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మణిపాల్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామస్తులు పూలతో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ రామచంద్రారెడ్డి గొప్ప భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేదల కోసం పనిచేయడానికి సిపిఎం పార్టీని ఈ ప్రాంతంలో గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగిరేయడానికి ముందుకు వచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు రామచంద్రారెడ్డి బతికిన కాలంలో గ్రామంలో సంపత్తి భోజనాలు ఏర్పాటు చేసి ఎక్కువ తక్కువలు లేకుండా అందరూ కలిసి భోజనం చేసే వాళ్ళు అని అన్నారు. రామచంద్రారెడ్డి నక్సలైట్లు వచ్చి బెదిరించిన భయపడని గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ నాయకులను అంతయ్య రహీం, సుధాకర్ రెడ్డి ,కొట్టే నిరంజన్, వీళ్ళందర్నీ కూడా నక్సలైట్లు పొట్టన పెట్టుకున్నారని అన్నారు. రామచంద్రారెడ్డి బ్రతికినంత కాలం పేదల కోసమే బ్రతికినాడని, ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలు ఉదయం ఒక పార్టీలో ఉండి సాయంత్రం మరో పార్టీకి మారుతున్నారు. కానీ రామచంద్రారెడ్డి తన 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎర్రజెండా వారసత్వాన్ని కొనసాగించినాడని అన్నారు. అయినవోలు గ్రామంలో పేదలకు భూములు పంచినటువంటి నాయకుడని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిని తిండి పైన కట్టే బట్టల పైన ఆంక్షలు విధిస్తున్నారు పేదల పైన అనేక భారాలు మోతి ధరలను విపరీతంగా పెంచుతున్నారని అన్నారు. పెట్రోలు డీజిల్ ధరలు ఫలితంగా పెంచడం జరిగిందని, మనం తాగే పాలు పెరుగు మీద కూడా జీఎస్టీ విధించే బారాలు మోపడం జరిగిందని అన్నారు. రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్యజ్ వెంకటయ్య, బుల్లు చిన్నయ్య, హెంమ్లా నాయక్ గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహదపడతాయి

### - క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29: 40 మంది క్రీడాకారిణిలకుజాతీయ క్రీడాకారిణి భాగ్యమ్మతో ఫుట్బాల్ క్రీడలో తర్ఫీదు వేసవి ఫుట్బాల్ క్రీడా శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ఫుట్బాల్ క్రీడలో మెలకువలు నేర్పిన కలెక్టర్. బుధవారం మెదక్ పట్టణంలో రాజీవ్ గాంధీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మే 1న ప్రారంభమై, మే 31వ తేదీన ముగియనున్న సమ్మర్ ఫుట్బాల్ అండ్ అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిబిరాన్ని క్యాంపును అదనపు కలెక్టర్ కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫుట్బాల్ క్రీడను ప్రారంభిస్తూ క్రీడాకారిణి లను పరిచయం చేసుకుంటూ పలు సూచనలు చేశారు. ఫుట్బాల్ క్రీడలో మెదక్ జిల్లా నుండి చిన్న శంకరంపేట, హవేలీ ఘన్పూర్, మెదక్, రామాయంపేట, వెలుదుర్తి, కొల్చారంమండలాల నుండి తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలల 40 మంది విద్యార్థినిలకు ఉచిత భోజన వసతి సౌకర్యంతో జాతీయ క్రీడాకారిణి భాగ్యమ్మతో ఫుట్బాల్ క్రీడలో 30 రోజులపాటు తర్ఫీదు అందిస్తున్నామని తెలిపారు. శిక్షణా శిబిరం ఈనెల 31 తో ముగుస్తుందని చెప్పారు ప్రతి వ్యక్తి దైనందిక జీవితంలో వ్యాయామాన్ని దినచర్యగా తీసుకోవాలని తనకు ఇష్టమైన క్రీడలను తర్ఫీది తీసుకు నిజిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా గర్వించదగ్గ క్రీడాకారులుగా పేరు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు కూడా చదువులతో పాటు క్రీడలలో ప్రావీణ్యంసంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ శ్రీనివాస్ ,యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు సంబంధిత క్రీడా కారినిలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేదిలేదు

### - వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి - జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 29:**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు వారం రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. ఈరోజు పాపన్నపేట మండలంలోని కొత్తపల్లి పరిధిలోని మిన్పూర్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ఈ సీజన్లో మిన్పూర్ కొనుగోలు కేంద్రంలో 125 రైతుల నుండి 4848.00 క్వింటళ్ళ ధాన్యం కొనుగోలు చేయటం జరిగినదని ఈ కొనుగోలు కేంద్రం నందు మిగిలి ఉన్న ధాన్యాన్ని మూడు రోజుల్లో కొనుగోలు పూర్తి చేసి మరియు మిల్లులకు తరలింపు పూర్తి చేయాలని నిర్వహకులను ఆదేశించారు. గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,96,943.480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయటం జరిగింది మరియు 410 కొనుగోలు కేంద్రాలలో పదమూడు (31) కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు పూర్తి చేసారు. కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,60,381.440 మెట్రిక్ టన్నుల వరిధాన్యం 61108 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ. 448.18 కోట్లు చెల్లించడం జరిగింది మరియు 274 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట పాపన్నపెట్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, నాగరాజు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్స్ దుకాణాల ఆకస్మిక తనిఖీ

### - నకిలీ విత్తనాలు అమ్మితే కటీన చర్యలు.. జిల్లా కలెక్టర్



**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది ( కౌటాల ) : మే 29**

జిల్లా కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్స్ దుకాణలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే.అనంతరం విత్తనాల కోరతపై దుకాణం యజ మానులను అడిగి తెలుసుకున్నారు. బుదవారం విత్తనాలు కొనుగోలు చేస్తున్న రైతులతో మాట్లాడుతూ నకిలీ విత్తనాలు కొనవద్దని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే పోలీసులకు గానీ , వ్యవసాయ శాఖ అధికారులకు గానీ ఫిర్యాదు చేయాలని సూచించారు.. ఫెర్టీ లైజర్స్ యజమానులతో నకిలీ విత్తనాలు విక్రయించ వద్దని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సాగుతున్న హనుమాన్ పూజలు

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు, నీలం మధు ముదిరాజ్



**తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :-**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని శివ్వంపేట్ మండలం చిన్న గొట్టిముక్ల గ్రామ పరిధిలోని చాకరిమెట్ల అరణ్యంలో కొలువైన శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి వారు ఆదేశానుసారము ఆంజనేయ శర్మ పంతులు ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం రుద్రాభిషేకం లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలు అర్చనలు హెూమం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముధిరాజ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి,మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి హనుమాన్ భక్తులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా రాకేశ్ రెడ్డి గెలుపు తథ్యం

### - మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి

**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి మే 29:**

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం,వరంగల్ జిల్లాలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని చేర్యాల మున్సిపల్



వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..5 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారని అన్నారు. ప్రధానంగా మూడు పార్టీల అభ్యర్థులలో విద్యావంతుడైన రాకేష్ రెడ్డి ఎమ్మెల్సీగా అర్హుడని పట్టభద్రులైన ఓటర్లు రాకేశ్ రెడ్డికే మొగ్గు చూపినట్లు పేర్కొన్నారు. రాకేశ్ రెడ్డి గెలుపుతో పట్టభద్రుల ఆశయాలు నెరవేరుతాయని అన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ




**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,29 :**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం వైస్ ప్రెసిడెంట్ చర్లపెల్లి ఆనంద్ గౌడ్, పాత తాలూకా అధ్యక్షుడు, పూదరి నర్సాగౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెట్లపెల్లి సత్యనారాయణ గౌడ్, కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపెల్లి శ్రీనివాస్ గౌడ్, మేట్ పెల్లి మండల అధ్యక్షులు జుంగుల మారుతి గౌడ్, జిల్లా సలహాదారులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, పూదరి శ్యామ్ గౌడ్, టీజెస్ పార్టీ రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షులు, కంతి మోహన్ రెడ్డి, కుంట చిన్న రాజం, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు భూసారపు సాయిరాం గౌడ్ అధ్యక్షతన ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం గౌడ సంఘం సభ్యులు జిల్లా నడిపన్న, కుంట పెద్దిరాజం, జిల్లా రాజేందర్ గౌడ్, మేడి శేఖర్ గౌడ్, కుంట ప్రసాద్ గౌడ్, బద్ది రాములు, గుమ్మడి నరసయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

### - కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి



సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని మునిగడప గ్రామంలో స్మశాన వాటిక,డంపింగ్ యార్డ్ కబ్జా చేసిన గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని,కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి అన్నారు. దాదాపు పది సంవత్సరాల క్రితం స్మశాన వాటిక,డంపింగ్ యార్డ్ మునిగడప రెవెన్యూ పరిధిలో నిర్మించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్ రెడ్డి స్మశాన వాటిక ప్రక్కన ల్యాండ్ కొనుగోలు చేసి దానితోపాటు స్మశాన వాటిక స్థలాన్ని డంపింగ్ యార్డ్ స్థలాన్ని కబ్జా చేసి,మునిగడప రెవెన్యూ పరిధిలో ఉన్న భూమిని గొల్లపల్లి గ్రామానికి చెందిన వెంకట రెడ్డి ఆక్రమించారు. అతనిపై చర్యలు తీసుకోవాలని జగదేవపూర్ మండల తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. తహసిల్దార్ మాట్లాడుతూ స్మశాన వాటిక కబ్జా చేసిన భూమిని ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కురాడపు దాసు,కురాడపు బాలింగం, క్షీల సాగర్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా చటర్జీ 159వ జయంతి వేడుకలు




**తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి మే 29**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి భరత్ గౌడ్ ఆధ్వర్యంలో రామానంద చటర్జీ 159 వ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై చటర్జీ గారికి నివాళులర్పించారు. టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్రావు, కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా సెక్రెటరీ పాషా, బిజెపి రాష్ట్ర నాయకుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరయ్యారు. సందర్భాన్ని ఉద్దేశించి టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్రావు మాట్లాడుతూ భారతదేశంలోని మొట్టమొదటి జర్నలిస్టుగా పేరు ప్రత్యర్థులు సంపాదించిన చటర్జీ గారి 159 వ జయంతిని నిర్వహించడం (జర్నలిస్టు) పత్రిక రంగానికి గర్వకారణం అన్నారు. నేటి పత్రిక రంగాల్లో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సమాజానికి సేవలు అందిస్తు సమాజం పట్ల ప్రాధాన్యత వహిస్తున్న జర్నలిస్టులందరికీ గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నాను అన్నారు. నేడు రాజకీయ రంగాల్లో వారు సమాజం పట్ల మంచి గుర్తింపును పొందుతున్నారంటే అందుకు కారణం పత్రిక రంగమే. సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అక్రమాలను తెలుగులోకి తీసుకువచ్చే విధంగా నిజమైన నికార్సైన జర్నలిస్టుగా పేరు ప్రఖ్యాతలు పొంది రామానంద చటర్జీ ప్రవేశపెట్టిన పత్రిక రంగానికి మరింత పేరును తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ వారు గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి భరత్ గౌడ్, సభ్యులు ప్రభాకర్, శ్రీశైలం, జమీర్, మధు, రాజు, నాగరాజు, టి వై జె ఎఫ్ యూనియన్ సభ్యులు చాపల సత్యం, గణేష్, మెహబూబ్, కుమార్, లక్ష్మణ్, రాము, ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

# 3వ వార్డులో కమిషనర్ మేరకు రవీందర్ స్పందించి అశోక్ అనే ఒకే లేబర్ తో కష్టపడి మురికి కాలువ తీపించడం జరిగింది



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29:**

కామారెడ్డి జిల్లాలోని మూడో వార్డులో మున్సిపల్ కు సంబంధించిన శ్రీనివాస్ అనే వ్యక్తి కమిషనర్కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ప్రాబ్లం సాల్వ్ చేయడానికి వచ్చారు ఆ ఒక్కడికి చాలా ఇబ్బంది అయింది కావున అశోక్ కి తోడుగా ఒక ఇంకొకరు లేదా ఇద్దరు ఇయ్యాలని కమిషనర్ దృష్టికి మరియు పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేస్తున్నాము శ్రీనివాస్ అనే నేను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమిషనర్ మరియు రవీందర్ ఎస్సై రెస్పాండ్ ఇచ్చారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. నా గోదావరి నల్లల ప్రాబ్లం కూడా ఇలాగే గత 24 సంవత్సరాలుగా బుర్ర మత్తడి నీళ్లు తాగుతున్న మేము ఈ నీళ్లు కూడా సరిగా రావడం లేదు. దీన్ని కూడా తొందరగా దీనిపై స్పందన తీసుకోవాలని కోరుచున్నాను. తొందరగా ప్రాబ్లం సాల్వ్ చేయాలని కమిషనర్ గారికి చేస్తున్నాను. కామారెడ్డి జిల్లాలోని మూడో వార్డులో మున్సిపల్ కు సంబంధించిన శ్రీనివాస్ అనే వ్యక్తి కమిషనర్కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ప్రాబ్లం సాల్వ్ చేయడానికి వచ్చారు ఆ ఒక్కడికి చాలా ఇబ్బంది అయింది కావున అశోక్ కి తోడుగా ఒక ఇంకొకరు లేదా ఇద్దరు ఇయ్యాలని కమిషనర్ దృష్టికి మరియు పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేస్తున్నాము శ్రీనివాస్ అనే నేను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమిషనర్ మరియు రవీందర్ ఎస్సై రెస్పాండ్ ఇచ్చారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. నా గోదావరి నల్లల ప్రాబ్లం కూడా ఇలాగే గత 24 సంవత్సరాలుగా బుర్ర మత్తడి నీళ్లు తాగుతున్న మేము ఈ నీళ్లు కూడా సరిగా రావడం లేదు. దీన్ని కూడా తొందరగా దీనిపై స్పందన తీసుకోవాలని కోరుచున్నాను. తొందరగా ప్రాబ్లం సాల్వ్ చేయాలని కమిషనర్ గారికి చేస్తున్నాను.

# విత్తన ఎరువుల కేంద్రాలలో పోలీసుల ముమ్మర తనిఖీలు

**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి:**

- పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం పోలీస్ అధికారులు సిబ్బంది సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో గోదాములలో ఈరోజు తనిఖీలు నిర్వహించారు
- చేర్యాల సిఐ శ్రీను ఎస్ఐ దామోదర్ వ్యవసాయ అధికారితో కలిసి చేర్యాల పట్టణంలో ఉన్న సీడ్స్ & ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు.
- కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ వ్యవసాయ అధికారితో కలిసి కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఉన్న సీడ్స్ %ు% ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు
- మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ వ్యవసాయ అధికారితో కలిసి మద్దూర్ మండల కేంద్రంలో మరియు రేబర్తి, బైరన్ పల్లి, గ్రామాలలో ఉన్న సీడ్స్ & ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు
- త్రీ టౌన్ ఎస్ఐ సూర్యనారాయణ వ్యవసాయ అధికారితో కలిసి బందారం, అంకిరెడ్డిపల్లి, సిరసనగండ్ల, మర్పడగ గ్రామాలలో ఉన్న సీడ్స్ & ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో







కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.

# ఆపద్బాంధవుడు బట్టు అంజిరెడ్డి

## - ఎస్ ఎం ఎస్ కే స్పందించిన మనసున్న మనిషి - అబాగ్యులకు అండగా ఆ యువనాయకుడు



**తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి మే 29:** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్ కి అత్యంత సన్నిహితులుగా ఉంటున్న ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి తమ మానవత్వం మరోసారి చాటుకున్నారు. చిన్న ఫోన్ ఎస్ ఎం ఎస్ తో నిండు ప్రాణాలకు భరోసా అందించారు. వివరాలలోకి వెళ్తే ఆకారం చిన్న మల్లయ్య అనే రైతు కూలి ముంపు గ్రామం ఎర్రవల్లి వాస్తవ్యుడు గత కొన్ని రోజులుగా వెన్నుపూస పక్కన చీము చేరి ఇబ్బంది పెట్టగా స్కానింగ్ అనంతరం ఖచ్చితంగా ఆపరేషన్ చేయాలని గజ్వేల్ లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చెప్పారు. లక్షల రూపాయలు పెట్టి ఆపరేషన్ చేయించే స్థోమత లేక మల్లయ్య కుమారుడు రాకేష్ గజ్వేల్ లోని శ్రీసాయి ఫోటో కలర్ ల్యాబ్ నందు పనిచేస్తున్నాడు. వరుసగా పనికి రాకుండా గైర్హాజరు అవుతున్న రాకేష్ ను ల్యాబ్ యాజమాని శ్రీకాంత్ పరిస్థితి అడిగి తెలుసుకున్నాడు. విషయం తన మిత్రుడు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ చిన్ని కృష్ణ కు రాత్రి 10 గంటలకు చరవాణి ద్వారా తెలుపగా వెంటనే అంజిరెడ్డి మెసేజ్ రూపంలో విషయం చేరవేశాడు. అంతే అర నిమిషం ఆలస్యం చేయకుండా రేపు హాస్పిటల్ కు సంబదించిన కొటేషన్ పేపర్ తీసుకొని రమ్మని వెంటనే లెటర్ పైన కెసిఆర్ సంతకం ఇప్పిస్తానని అన్నారు. ఇవాళ స్వయంగా వారే కెసిఆర్ సంతకం పెట్టించి వ్యవసాయ క్షేత్రంలోనే బాధితులకు లెటర్ అందించారు.

# ఘనంగా జరిగిన రామానంద చటర్జీ 159వ జయంతి వేడుకలు




**తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రామానంద చటర్జీ 159 వ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై చటర్జీ గారి చిత్రపటానికి నివాళులర్పించారు. టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్రావు, కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా సెక్రెటరీ పాషా, బిజెపి రాష్ట్ర నాయకుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరయ్యారు. సందర్భాన్ని ఉద్దేశించి టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్రావు మాట్లాడుతూ భారతదేశంలోని మొట్టమొదటి జర్నలిస్టుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన చటర్జీ గారి 159వ జయంతిని నిర్వహించడం (జర్నలిస్టు) పత్రిక రంగానికి గర్వకారణం అన్నారు. నేటి పత్రిక రంగాల్లో ప్రింట్ మీడియా & ఎలక్ట్రానిక్ మీడియా సమాజానికి సేవలు అందిస్తు సమాజం పట్ల ప్రాధాన్యత వహిస్తున్న జర్నలిస్టులందరికీ గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నాను అన్నారు. నేడు రాజకీయ రంగాల్లో వారు సమాజం పట్ల మంచి గుర్తింపును పొందుతున్నారంటే అందుకు కారణం పత్రిక రంగమే. సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అక్రమాలను తెలుగులోకి తీసుకువచ్చే విధంగా నిజమైన నికార్సైన జర్నలిస్టుగా పేరు ప్రఖ్యాతలు పొంది రామానంద చటర్జీ ప్రవేశపెట్టిన పత్రిక రంగానికి మరింత పేరును తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి భరత్ గౌడ్, సభ్యులు ప్రభాకర్, శ్రీశైలం, జమీర్, మధు, రాజు, నాగరాజు, టి వై జె ఎఫ్ యూనియన్ సభ్యులు చాపల సత్యం, నీరుడి ప్రవీణ, తదితర జర్నలిస్టులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు హాస్పిటల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# పంపిణీ చేయుటకు యంత్రాంగం యావత్తు కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29:** జిల్లాలో రైతులకు సరిపడా పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేయుటకు యంత్రాంగం యావత్తు కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగుచేయుటకు 10,030 క్వింటాళ్ల జీలుగ, 2,362 క్వింటాళ్ల జనుము విత్తనాలు 80 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరాకు ఇండెంట్ పెట్టగా మొదటి విడతగా 5,200 క్వింటాళ్ల జీలుగ, 1,243 క్వింటాళ్ల జనుము విత్తనాలు వచ్చాయని రైతులకు టోకెన్ పద్ధతిన సరిపడా విత్తనాలను అందజేస్తున్నామన్నారు. కాగా రైతులు విత్తనాల కోసం క్యూ లైన్ లో నిలుస్తున్నారని, విత్తనాలు దొరకడం లేదని వచ్చిన వార్తకు స్పందించి వ్యవసాయాధికారులతో సమీక్షించి కామారెడ్డి పిఎసి లో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసి నాలుగు రోజులలో విత్తనాలు సరఫరా చేశామని, రైతులందరికీ అందరికి సాఫీగా విత్తనాలు అందాయని, తిరిగి క్షేమంగా వెళ్లారని కలెక్టర్ తెలిపారు. ఆరోపణలు వస్తుంటాయి, కానీ అధికారులు పారదర్శకంగా పనిచేస్తున్నారని వస్తావా లెక్కలు మాదగ్గర ఉంటాయని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సారి అధికంగా విత్తనాలు సరఫరా కాగా త్వరలోనే అన్ని ప్రాంతాలలో ప్రణాళిక ప్రకారం రైతులకు అందజేస్తామన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా యంత్రాంగం పనిచేస్తున్నదని, వ్యవసాయ శాఖ సంచాలకుల వారు కూడా రైతులకు సరిపడా విత్తనాలను అందజేస్తామని చెప్పారని అన్నారు. రైతులు సంయమనం పాటించాలని, టోకెన్ వారీగా విత్తనాలు అందజేస్తామన్నారు. 104 మంది వ్యవసాయ విస్తరణాధికారులు తగు ఆదేశాలిచ్చామని, వారంతా క్షేత్ర స్థాయిలో ఉండి మానిటరింగ్ చేస్తున్నారని అన్నారు. సరిపడా విత్తనాలు అందడం లేదని ఏమైనా ఇబ్బందులుంటే 728894556 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. పూర్తి పారదర్శకంగా ఆన్ లైన్ లో విత్తన సరఫరా జరుగుతున్నదని, విక్రయదారుని దగ్గర రిజిస్టర్ లో ప్రతిదీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కల్తీ విత్తనాల వల్ల ఏ రైతు నష్టపోకుండా పోలీస్, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేశామని, వారు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారన్నారు. విత్తనాలు ఏ కంపెనీ, ఏ బ్యాచ్ అన్నది ప్రస్ఫుటంగా తెలుస్తున్నదని, రైతు నష్టపోతే చర్య తీసుకోవడానికి అవకాశముంటుందని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే సీడ్ యాక్ట్, పిడి ఆక్ట్ క్రింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల ఇబ్బందులెదురైనా వ్యవసాయ, రెవిన్యూ, సహకార శాఖలసిబ్బంది సమన్వయంతో కష్టపడి పనిచేయడం వల్ల జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలకు గాను 330 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశామనని, మరో 20 కేంద్రాలే మిగిలి ఉన్నాయని 2,3 రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. గత యాసంగిలో ఈ నాటికి రైతులకు 270 కోట్లు చెల్లిస్తే ఈ యాసంగిలో ఇప్పటి వరకు 612 కోట్లు చెల్లించామన్నారు. ట్యాబ్ ఎంట్రీ కూడా చాలా వేగవంతంగా జరుగుతున్నదని అన్నారు. వరినాట్లు ప్రారంభమయ్యాయని, రైతు వేదికలో అందుబాటులో ఉండే అధికారుల సలహాలు, సూచలను, మెళకువలు పాటించి అధిక దిగుబడి సాధించాలన్నారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులకు అప్రమత్తంగా ఉండాలి



**తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 29**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నకిలీ విత్తనాలపై రైతులకు అప్రమత్తంగా ఉండాలని ఏ ఈ ఓ సంధ్య అన్నారు. కంగ్టి మండలం ముర్కున్జాలు గ్రామంలో రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఈఓ సంధ్య మాట్లాడుతూ విత్తన కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరిస్తూ లూజుగా ఉన్న సంచులతో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయకూడదని అన్నారు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు

# నకిలీ విత్తనాలపై రైతులకు అప్రమత్తంగా ఉండాలి



**తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 29:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నకిలీ విత్తనాలపై రైతులకు అప్రమత్తంగా ఉండాలని ఏ ఈ ఓ సంతోష్ అన్నారు. కంగ్టి మండలం చట్టా( కె ) గ్రామంలో రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఈఓ సంతోష్ మాట్లాడుతూ విత్తన కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరిస్తూ లూజుగా ఉన్న సంచులతో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయకూడదని అన్నారు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు.

# వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్



**తెలంగాణ కెరటం న్యూస్ చేగుంట మండల ప్రతినిధి మే 29:** చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ 19వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా చేగుంట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలు అందరూ సుఖ సంతోషలతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నట్లు తెలిపారు. వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి మే(29):** నేడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 33 కె వి లైన్ల మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయి. కావున మద్దూరు, మర్మాముల, సాలాఖపురం, ధర్మారం గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతున్నట్లు మద్దూరు మండల ఎఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో విలేఖరులకు తెలియజేశారు.

# కరెంట్ షార్ట్ తో 1,20,000 వేల విలువగల గేదె మృతి

## - కళ్ళ ముందే గేదె మరణించడంతో యజమానుల రోదనలు

## - ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతు ఆవేదన



**తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి మే 29:** కరెంట్ షాక్ తో 1,20,000 వేల విలువ గల గేదె మృతి చెందిన సంఘటన మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.సోమవారం రోజున ఉదయం రైతు కొరివి మాదారి పొలం వద్ద కు రోజువారీగా గేదెను పొలాల్లోకి తోలుకొని వెళ్లాడు.గేదె మేత మేస్తున్న క్రమంలో అనుకోకుండా పక్కనే ఉన్న స్థంభం యొక్క సపోర్టు వైరుకు గేదె తగలడంతో కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.స్తంభం యొక్క సపోర్టు వైరుకు క్యాసారం లేనందున గేదె విద్యుత్ ఘాతానికి గురైనట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి మరియు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని గేదె మృతి గురించి పరిశీలించారు.స్థానిక పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసి మరణానికి గల కారణాలను దర్యాప్తు చేస్తామని రైతుకు తెలిపినారు. ఒక్కసారిగా 1,20,000 రూపాయలు గల గేది మృతి చెందడంతో రైతు కొరివి మాదారి కుటుంబాల్లో విషాదఛాయలు అల్లుకున్నాయి. రైతు స్థానిక విద్యుత్ మరియు పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ తనది నిరుపేద కుటుంబమని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

# నటి హేమకు బెంగళూరు పోలీసుల మరోసారి నోటీసులు



బెంగళూరు: టాలీవుడ్ నటి హేమకు మరోసారి బెంగళూరు పోలీసుల నోటీసులు జారీ చేశారు. రేవ్ పార్టీ కేసులో జూన్ 1న విచారణకు హాజరుకావాలంటూ సిసిబి పోలీసులు నోటీసులు జారీ చేశారు. బెంగుళూరు రేవ్ పార్టీలో ప్రముఖ తెలుగు నటి హేమతోపాటు పలువురు నటులు పాల్గొన్న సంగతి తెలిసిందే. నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ తీసుకున్నట్టుగా తేలింది. దాదాపు 150 మంది రక్త నమూనాలను నార్కోటిక్ టీమ్ సేకరించి పరీక్షించింది ఈ రక్త నమూనాలో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు.. మొత్తం 86 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు నార్కోటిక్ టీమ్ వెల్లడించింది. ఈ క్రమంలో నటి హేమ సోమవారం బెంగళూరు పోలీసుల ముందు హాజరు కావల్సి ఉంది. అయితే హేమ పోలీసుల ముందు హాజరు కాకుండా వారికి ఒక లేఖ రాశారు. తాను వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నానని చెప్పిన నటి హేమ ఇప్పుడు తాను విచారణ కు హాజరు కాలేనని లేఖలో రాశారు. దీంతో మళ్లీ ఆమెకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.

# చదువుతోనే సమాజ మార్పు సాధ్యం

- ముగిసిన "మెపా" వేసవి శిబిరం
- పాల్గొన్న మెపా రాష్ట్ర కమిటీ బాధ్యులు
- క్యాంపు నిర్వహణపై మెపా ను అభినందించిన విద్యార్థుల తల్లిదండ్రులు
- సమాజ మార్పు జరగాలన్న.. తద్వారా కుటుంబ ఆర్థిక అభివృద్ధి జరగాలన్న ఆయా కుటుంబాల్లోని పిల్లలు ఉన్నత చదువులు చదవాలని MEPA (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు



**తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో:** ఈ మేరకు మెపా ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహించిన మెపా సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం బుధవారం నక్కలగుట్ట లోని వివేకానంద పాఠశాల లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పులి దేవేందర్ మాట్లాడుతూ.. విద్య తో ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ముదిరాజ్ కుటుంబాల్లో ఎక్కువ శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే చదువు ఆపేస్తున్నారని అన్నారు. అలాంటి వారికీ మెపా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా కల్పించారు. రానున్న కాలం లో మెపా ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి శిబిరలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మెపా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంపునకు విద్యార్థులను పంపించి వారి అభ్యున్నతికి, శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. నెలరోజుల పాటు విద్యార్థుల కోసం సుదురా ప్రాంతాల నుండి వచ్చి విద్యార్థులకు వివిధ అంశాలు బోదించిన గురువులకు ధన్యవాదములు తెలిపారు. సమ్మర్ క్యాంపు నిర్వహణకు తమ పాఠశాలలో అవకాశం కల్పించిన వివేకానంద పాఠశాల కరస్పాండెంట్, కార్యక్రమ ముఖ్య అధితి పాక వెంకటేశ్వర్లు సార్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. సమాజ సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. మెపా కు ఎల్లపుడు తమ సహకారం ఉంటుందని తెలిపారు.పిల్లలు బాగా చదువుకుని సమాజ సేవకులు కావాలని అన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో బోదించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. మెపా చేస్తున్న ఈ కార్యక్రమానికి ఎల్లపుడు సహకారం అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా క్యాంపు లో బోదించిన ఉపాధ్యాయులను మెపా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కమిటీ కార్యదర్శులు నీరటి రాజు ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ , దండు చిరంజీవి ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నూనె శివకుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యాం సుందర్, వినోద్, పులి లావణ్య, హనుమకొండ గౌరవ అధ్యక్షులు రావుల రానాప్రతాప్, ములుగు జిల్లా కన్వీనర్ అచ్చునూరి కిషన్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పులి సదానందం,శిబిరంలో బోదించిన ఉపాధ్యాయులు ధర్మదేవ్,కుక్కల శ్రీనివాస్,శీలం నీరజ,రాము,రవళి,రణధీర్, నాగేశ్వరావు,నీలం శ్రీధర్ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభాకర్,సంపత్, తిరుపతి, సురేష్,కుమారస్వామి, సుభాష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో కనిపించింది చిరుత కాదు అడవి పిల్లి



హైదరాబాద్: మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ ప్రాంతం గాజులరామారంలోని కైసరనగర్ డబుల్ బెడ్ రూమ్ సమీపంలో అడవి పిల్లి కనిపించింది. అడవి పిల్లిని చిరుత పులి అనుకొని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. డబుల్ బెడ్ రూమ్ కు సమీపంలో అటవీ ప్రాంతం ఉండడంతో పలు అడవి జంతువుల సంరక్షణకు ఫారెస్ట్ అధికారులు కంచె వేశారు. బుధవారం ఉదయం బుల్ బెడ్ రూంల సమీపంలోకి మచ్చలు గల పిల్లి కనిపించడంతో స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. చిరుత పులి పోలికతో ఉండటంతో స్థానికులు కంగుతిన్నారు. స్థానికుల సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని అడవి పిల్లిని పట్టుకున్నారు. అది అడవి పిల్లి అని తేల్చడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వింతగా కనిపించిన పిల్లిని చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. అడవి పిల్లిని బోనులో బంధించి అటవీ శాఖ అధికారులు తీసుకెళ్లారు.

# భగ్గుమంటున్న ఢిల్లీ...

## తొలిసారి 52.3 డిగ్రీల నమోదు



న్యూఢిల్లీ: దేశంలో ముఖ్యంగా ఢిల్లీ ప్రాంతంలో ఇదివరకెన్నడూ లేనంతగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్సియన్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది. భారత వాతావరణ విభాగం (ఐఎండి) ప్రాంతీయ అధిపతి కులదీప్ శ్రీవాస్తవ అత్యధికంగా ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణాలు వివరించారు. రాజస్థాన్ నుంచి వీచే వేడిగాలుల తాకిడికి ఢిల్లీ శివారు ప్రాంతాలే మొదట గురవుతుంటాయని చెప్పారు. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే అత్యంత వేడితో అధ్వాన్నంగా తయారయ్యాయని, తీవ్రమైన వేడిగాలులకు మొదట బలయ్యేవి ముంగేష్‌పుర్, నారెల, నజఫ్‌గడ్, ప్రాంతాలని తెలిపారు. అనుకున్నదాని కన్నా తొమ్మిది డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రత ఉండగా , రెండోరోజు మరింత ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. మంగళవారం నార్త్ వెస్ట్ ఢిల్లీ ప్రాంతంలో 49.9 డిగ్రీలుగా నమోదు కాదా, ఆ మరుసటి రోజే మరింతగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 2002లో 49.2 డిగ్రీల వరకు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కాగా, ఆ రికార్డును ఇప్పటి ఉష్ణోగ్రతలు అధిగమించాయి. బుధవారం సాయంత్రం ఢిల్లీలో కొద్దిగా వర్షం కురియడంతో తేమ స్థాయి పెరిగే అవకాశం ఉంది. 30 మిలియన్ జనాభా కలిగిన ఢిల్లీకి ఐఎండి హెల్త్ నోటీస్ జారీతో అప్రమత్తం చేసింది. అత్యధిక వేడికి జనం అస్వస్తులవుతారని, అన్ని వయస్కుల వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ వేడిని భరించలేక ప్రజలు ఎయిర్‌కండిషనింగ్, ఫ్యాన్లు ఎక్కువగా ఉపయోగిస్తుండడంతో విద్యుత్ డిమాండ్ 8302 మెగావాట్లకు పెరిగింది. ఇక ఢిల్లీ పొరుగున ఉన్న రాజస్థాన్ లో ఫలోడిలో 51 డిగ్రీలు, 50.8 డిగ్రీలు , హర్యానాలో శిర్సాలో 50.3 డిగ్రీలు నమోదయ్యాయి. దక్షిణ రాజస్థాన్ జిల్లాలు బర్మెర్, జోథ్‌పూర్, ఉదయ్‌పూర్, సిరోహి, జాలోర్, ప్రాంతాల్లో 4 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు వీస్తుండడమే దీనికి కారణం. వాయువ్యభారతం లోని వడగాలుల తగ్గుదల ప్రారంభానికి ఇది సంకేతమని చెబుతున్నారు. ఈ తగ్గుదల ప్రభావం ఉత్తర దిశగా విస్తరించి మే 30 నాటికి కొంత ఉపశమనం కలుగుతుందని అంటున్నారు. గురువారం నుంచి బంగాళాఖాతం నుంచి తేమతోకూడిన గాలులు వీచి ఉత్తర ప్రదేశ్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## - మద్దూరు ఎస్సై యూనస్ అహ్మద్ అలీ



**తెలంగాణ కెరటం మద్దూరు మే(29):** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మద్దూరు ఎస్ఐ యూనస్ అహ్మద్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. బుధవారం రోజున మండలం లోని మద్దూరు రేబర్తి బైరాన్ పల్లి గ్రామాలలో ఎరువుల దుకాణాలను పోలీసుశాఖ వ్యవసాయ శాఖలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎరువుల దుకాణం లో ఉన్న స్టాక్ నిల్వలను,దుకాణదారుల లైసెన్స్ లను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణం లో నకిలీ కాలం చెల్లిన విత్తనాలు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు స్టాక్ ధరల పట్టికలు నోటీసు బోర్డు లో ప్రదర్శించాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే క్రమంలో డీలర్ ల వద్ద రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు సూచించారు అలాగే విత్తన కొనుగోలు పై వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను చైతన్య పరుస్తున్నారని పేర్కొన్నారు ఎవరైనా బయటి వ్యక్తులు నకిలీ విత్తనాలు లూజ్ సీడ్ అమ్మినెట్టైతే తమకు సమాచారం ఇవ్వాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ రాకేష్ కల్పన మరియు రైతులు పాల్గొన్నారు...

# మోడీ ధ్యానాన్ని ప్రసారం చేస్తే ఇసికి ఫిర్యాదు: మమతా హెచ్చరిక



కబరుయిన్‌పూర్(ప బెంగాల్): తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టనున్న ధ్యానాన్ని టివిలలో ప్రసారం చేస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం ప్రకటించారు. అది ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని ఆమె తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగింపును పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ కన్యాకుమారిలో స్వామి వివేకానంద స్మారకార్థం నిర్మించిన వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద గురువారం సాయంత్రం నుంచి 45 గంటలపాటు ధ్యానం చేయనున్నారు. ఆయన ధ్యానం చేసుకోవచ్చుని, కాని దాన్ని టివిలలో ప్రసారం చేస్తే ఇసికి ఫిర్యాదు చేస్తామని మమత తెలిపారు. ధ్యానం చేస్తుంటే ఎవరైనా కెమెరాలు తీసుకువెళతారా అని ఆమె ప్రశ్నించారు. పోలింగ్ రోజుకు, ప్రచారం ముగింపునకు మధ్య విరామ సమయంలో ప్రచారం చేసేందుకు ఇదో మార్గమని ఆమె ఆరోపించారు. ప్రతి ఎన్నికల చివరి దశ పోలింగ్‌కు ముందు 48 గంటల పాటు మోడీ ధ్యానం చేస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ఈసారి బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఏ రాజకీయ పార్టీ, ఎన్నికలు, స్వేచ్ఛ, మతం, మానవత్వం, సంస్కృతి ఏవీ మిగలవని ఆమె ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అత్యుత్తమ ఫలితాలను సాధిస్తుందన్న బిజెపి నాయకుల ప్రకటనలను ఆమె తిరస్కరించారు. వారికి బెంగాల్‌లో రసగుల్లా(సున్నా) దక్కుతుందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు టిఎంసి మద్దతు ఇస్తుందని మమత వెల్లడించారు.

# బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ కుమారుడి కారు బీభత్సం.. ఇద్దరు మృతి



లక్నో: మహిళా రెజ్లర్‌లను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలున్న రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ కుమారుడు కాన్వాయ్‌లోని కారు ఒక బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించారు. ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం బ్రిజ్ భూషణ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ కాన్వాయ్‌లోని ఎస్‌యూవీ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న 17 ఏళ్ల రెహాన్, 24 ఏళ్ల షాజాద్ మరణించారు. రోడ్డు వద్ద ఉన్న 60 ఏళ్ల సీతా దేవి గాయపడింది. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌ను అరెస్టు చేసి ఎస్‌యూవీని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ప్రమాదం జరిగిన సమయంలో కరణ్ భూషణ్ సింగ్ ఆ కాన్వాయ్‌లో ప్రయాణించాడా లేదా అన్నది నిర్ధారణ కాలేదు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, **EDITOR: KUKKLA RAJU**. **RNI No. TELTEL/2022/82307** Cell : 9032191112 **Email;Telanganakeratamnewspaper@gmail.com https.// telanganakeratam.net**